
# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక



సూర్యాపేట | బుధవారం | 20-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:151 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## సీఆర్‌పీఎఫ్ సిబ్బందికి హై అలర్ట్

దేశ అంతర్గత భద్రతలో కీలక పాత్ర పోషించే సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), తమ సిబ్బందిని లక్ష్యంగా చేసుకున్న ఒక ప్రమాదకరమైన నకిలీ మొబైల్ యాప్ పట్ల హెచ్చరికలు జారీ చేసింది. తమ అధికారిక ప్లాట్‌ఫామ్‌ను అనుకరిస్తూ రూపొందించిన 'సంభవ్ అప్లికేషన్ రైటర్' అనే యాప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయవద్దని అప్రమత్తం చేసింది.



## భారీ వర్షాలతో ముంబై అతలాకుతలం

### మునిగిన రోడ్లు.. 250కిపైగా విమానాల ఆలస్యం

- ముంబై నగరాన్ని ముంచెత్తిన భారీ వర్షాలు
- నగరానికి రెడ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ

ఆగస్టు19,(నిజం చెపుతాం)
దేశ ఆర్థిక రాజధాని ముంబైని భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానలతో నగరం అతలాకుతలమైంది. జనజీవనం పూర్తిగా స్తంభించిపోగా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబై నగరానికి, శివారు ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.ఈ నేపథ్యంలో బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కీలక నిర్ణయం తీసుకుంది. అత్యవసర సేవలు మినహా అన్ని ప్రభుత్వ, సెమీ-ప్రభుత్వ, బీఎంసీ కార్యాలయాలకు నేడు సెలవు ప్రకటించింది.

## కాంగోలో తిరుగుబాటుదారుల నరమేధం

- తూర్పు కాంగోలో తిరుగుబాటుదారుల ఘాతుకం
- కనీసం 52 మంది పౌరుల దారుణ హత్య
- కత్తులు, పారలతో కిరాతకంగా దాడి చేసిన ఉగ్రవాదులు




ఆఫ్రికా దేశమైన డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. ఇస్లామిక్ స్టేట్ మద్దతున్న తిరుగుబాటుదారులు 52 మందికి పైగా అమాయక పౌరులను అతి కిరాతకంగా హతమార్చారు. కత్తులు, పారల వంటి ఆయుధాలతో దాడి చేసి వారిని నరికి చంపడం తీవ్ర కలకలం రేపుతోంది.

## ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద

### విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికలు

- విజయవాడ ప్రకాశం బ్యారేజీకి ఇన్ ఫ్లో 3.25 క్యూసెక్కుల వరద
- బ్యారేజ్ మొత్తం గేట్లు ఎత్తి దిగువకు వరద నీరు విడుదల
- 6 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం



ఆగస్టు19,(నిజం చెపుతాం) ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నదికి వరద ప్రవాహం ఉద్ధృతంగా పెరుగుతోంది. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద నదీ ప్రవాహం తీవ్రమవుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. నదిలో వరద నీటి ఇన్‌ఫ్లో క్రమంగా పెరుగుతుండటంతో, మధ్యాహ్నంలోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశముందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీకి 3.25 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. అదే మొత్తంలో నీటిని బ్యారేజీ గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు.అధికారుల అంచనాల ప్రకారం మధ్యాహ్నానికి వరద ఇన్‌ఫ్లో 5 లక్షల క్యూసెక్కులకు, సాయంత్రానికి 6 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉంది.



## పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదు

### జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్లు

- కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణ
- కాళేశ్వరం కమిషన్ నివేదిక... హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు
- మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్,ఆగస్టు19,(నిజం చెపుతాం) కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదని, ఆ కమిషన్ సమర్పించిన నివేదికను కొట్టివేయాలని వారు కోరారు.జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ విధంగా ఉందని వారు పేర్కొన్నారు.

## సింధు జలాల ఒప్పందం నెహ్రూ చేసిన చారిత్రక తప్పిదం

- నెహ్రూపై మరోసారి విరుచుకుపడ్డ ప్రధాని మోదీ
- దేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారని తీవ్ర విమర్శలు
- ఒప్పందం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ
- మోదీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ
- గతాన్ని వదిలి ప్రస్తుత సమస్యలపై మాట్లాడాలని కాంగ్రెస్ డిమాండ్



హైదరాబాద్,ఆగస్టు19,(నిజం చెపుతాం) భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో నెహ్రూ చారిత్రక తప్పిదానికి పాల్పడ్డారని, తద్వారా దేశ రైతాంగానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మంగళవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ మాట్లాడుతూ, "నెహ్రూ దేశాన్ని ఒకసారి కాదు, రెండుసార్లు విభజించారు. మొదట రాడ్‌క్లిఫ్ లైన్‌తో, ఆ తర్వాత సింధు జలాల ఒప్పందంతో దేశానికి నష్టం చేకూర్చారు" అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం కింద సింధు నది జలాల్లో 80 శాతం నీటిని పాకిస్థాన్‌కు ధారాదత్తం చేశారని ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత తన కార్యదర్శి వద్ద ఈ ఒప్పందం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదని నెహ్రూ స్వయంగా తన తప్పును అంగీకరించారని మోదీ తెలిపారు. ఈ ఒప్పందం పూర్తిగా రైతు వ్యతిరేకమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచారని విమర్శించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం వచ్చాకే వారి అభివృద్ధి మొదలైందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.

## ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగువాడిని గెలిపించుకుందాం

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- పీవీ తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చుండబెట్టే అవకాశం వచ్చిందని వ్యాఖ్య
- తెలుగు రాష్ట్రాలకు చెందిన పార్టీలు ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతివ్వాలని విజ్ఞప్తి
- చంద్రబాబు, జగన్, పవన్ కల్యాణ్‌లకు విజ్ఞప్తి : రేవంత్ రెడ్డి కీలక సూచన



"చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌లకు విజ్ఞప్తి చేస్తున్నా. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు వాడిని గెలిపించుకుందాం" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగు వ్యక్తిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం వచ్చిందని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఇండియా' కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించండి

### జీఎస్టీ స్లాబ్ రద్దు అంటూ కేంద్రం ప్రచారం చేసుకుంటోందని విమర్శ

- పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గితే అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయన్న కేటీఆర్
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేతల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిందన్న కేటీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ధరల తగ్గింపుపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో కేంద్రానికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ స్లాబ్ రద్దు అంటూ కేంద్రం ప్రచారం చేసుకుంటోందని, కానీ ధరల తగ్గింపుపై చిత్తశుద్ధి లేదని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గితే అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీ విధించిందని, ఆ తర్వాత ఆ పన్నును 12 శాతానికి పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విధింపును వ్యతిరేకిస్తూ తాము కేంద్ర ప్రభుత్వానికి అప్పుడే లేఖ రాశామని గుర్తు చేశారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహసీల్దార్ లలిత

- రంగారెడ్డి జిల్లా ఆమనగల్‌లో ఏసీబీ దాడులు
- తహసీల్దార్‌తో పాటు మండల సర్వేయర్ రవి కూడా అరెస్ట్



రెవెన్యూ కార్యాలయాల్లో లంచగొండితనం ఆగడం లేదు. తాజాగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలో ఒక మహిళా తహసీల్దార్, సర్వేయర్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భూమి రికార్డుల సవరణ కోసం ఓ వ్యక్తి నుంచి రూ.50,000 తీసుకుంటుండగా అధికారులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

## సింగరేణికి 'బంగారు' అవకాశం..

- కర్ణాటకలోని దేవదుర్గ్‌లో బంగారం, రాగి గనుల అన్వేషణకు లైసెన్స్
- ఆన్‌లైన్ వేలంలో 37.75 శాతం రాయల్టీని కోట్ చేసిన సింగరేణి
- త ద్వారా ఎల్-1 బిడ్డర్‌గా నిలిచిన వైనం
- వచ్చే ఐదేళ్లలో అన్వేషణ పూర్తి చేస్తామన్న సీఎండీ



సింగరేణి సంస్థ కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించింది. బంగారం, రాగి గనుల అన్వేషణకు లైసెన్స్ దక్కించుకుంది. కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ్‌లో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో 37.75 శాతం రాయల్టీని కోట్ చేయడం ద్వారా సింగరేణి ఎల్-1 బిడ్డర్‌గా నిలిచిందని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తెలిపారు.సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయం సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణ పూర్తి చేస్తామని తెలిపారు. దేవదుర్గ్‌లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధన చేయనుంది.

# చేపల వేటకు వెళ్లి గల్లంతైన యువకుడు మృతి



వలిగొండ ఆగస్టు 19 (నిజం చెపుతాం) చేపల వేటకు వెళ్లి గల్లంతైన యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భారీ వర్షాలకు వెల్వర్తి బ్రాహ్మణ చెరువు అలుగు పోస్తున్న కాలువలో చేపలు పట్టడానికి సోమవారం మోత్కూర్ మండలం పాలడుగు గ్రామానికి చెందిన 11 మంది యువకులు వచ్చారు. చేపలు పట్టే క్రమంలో శివరాత్రి నవీన్ అనే యువకుడు కాలుజారి కాలువలో పడి వరద ఉధృతికి కొట్టుకపోయాడు. వెంట వచ్చిన యువకులు స్థానికులకు, పాలడుగు గ్రామస్తులకు సమాచారం అందించగా వారు వచ్చి వెతకడం ప్రారంభించారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్, తహశీల్దార్ దశరథలు తమ సిబ్బందితో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టగా మంగళవారం ఉదయం ఘటన స్థలం నుండి కిలోమీటర్ దూరంలో మృతదేహాన్ని కనుగొని వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ దావఖానకు తరలించారు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం

చింతపల్లి ఆగస్టు 19 నిజం చెపుతాం. చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వద్ద కుర్మేటి పవన్ తేజ్ ఆధ్వర్యంలో పిజె డెకరేషన్%డ%ఈవెంట్స్ తరఫున శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానాన్ని అంగరంగ వైభవంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ కుర్మేటి శేఖర్, జంతుక నరసింహ, కుర్మేటి వెంకటేష్, రమేష్, కుర్మేటి తరుణ్, జగన్, సుధాకర్, దేవస్థాన కమిటీ మరియు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# లింగరాజుపల్లి లో ఘనంగా బోనాల పండగ

**- ముత్యాలమ్మ వారికీ ప్రత్యేక పూజలు చేసిన మహిళలు**

ఆత్మకూర్(ఎం) ఆగస్టు 19 (నిజం చెపుతాం) లింగరాజుపల్లి లో గ్రామంలో ఘనంగా బోనాల పండగ నిర్వహించారు. ముత్యాలమ్మ వారికీ దుప దీప నైవేద్యాలతో మహిళాలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ముత్యాలమ్మ వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ పాడి పంటలు మంచిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# మహాత్మాగాంధీ విగ్రహం ద్వసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచినీళ్ల మహేందర్**



నాగారం ఆగస్టు 19. నిజం చెపుతాం దెబ్బకు దెబ్బ పరిష్కారం కాదని, ఒక చెంప మీద కొడితే ఇంకొక చెంప చూపించాలని శాంతి యుత మార్గం లో బ్రిటిష్ వారిని దేశం నుండి వెళ్లగొట్టిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని, అలాంటి మహనీయుడు విగ్రహం ద్వసం చేయడం సరైన మార్గం కాదని నాగారం మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచినీళ్ల మహేందర్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి లో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ను కొంత మంది సంఘ విద్రోహ శక్తులు ధ్వంసం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రపంచం మొత్తం కీర్తిస్తున్న మహనీయుడు మహాత్మా గాంధీ అని, విగ్రహం ధ్వంసం చేసిన వారిని గుర్తించి, చట్టపరం గా చర్యలు తీసుకొని, ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు

# కల్లూరులో ఘనంగా ఫోటోగ్రఫీ డే దినోత్సవం

కల్లూరు ఆగస్టు 19(నిజం న్యూస్) కల్లూరులోని సాగర్ స్టూడియో నందు ప్రపంచఫోటోగ్రఫీడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ రే చిత్రపటానికి సీనియర్ ఫోటోగ్రాఫర్ తిరుమలరావు పూల మాలవేసి నివాళులర్పించారు. ఫోటోగ్రాఫర్ల మండల సీనియర్ ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ ఛాయాచిత్రం అనేది ఒక కళ అని, మధురమైన జ్ఞాపకాలను ఎల్లప్పుడూ చూపించేది ఫోటోగ్రఫీ మాత్రమేనని ఆయన అన్నారు. కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటోగ్రఫీ అని అటువంటి ఫోటోగ్రఫీవృత్తిలోఉన్నమనకి జీవనోపాధికష్టంగా ఉందని, ప్రభుత్వ సహకారంతోలోన్లు అందించాలని, ఫోటోగ్రాఫర్లకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాంబాబు, ఉపాధ్యక్షులు జె శ్రీను , సెక్రటరీ రావుల వెంకటేశ్వరావు, కోశాధికారి బి, వెంకట్, సీనియర్




ఫోటోగ్రాఫర్లు అబ్దుల్ హబీబ్, ఖమ్మం జిల్లా కార్యదర్శి బి వి, కుటుంబ భరోసా ఇంచార్జ్ రావూరు రవి, ప్రచార కార్యదర్శి ప్రభాకర్, మీడియా ఇంచార్జ్ అనిల్ కుమార్, మాజీ కోశాధికారి డేవిడ్, మండల ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# పానీ పూరీ గో బ్యాక్ కొత్త ఉద్యమ సంస్థ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

**- ఆగస్టు 20 న హైద్రాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో**

**- సిద్దెల తిరుమలరావు మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 19 (నిజం చెపుతాం) మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు ఇరవై వ తేదీన రాజధాని నడిబొడ్డున బషీర్భాగ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయుకుడు, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డా. పిడమర్తి రవి నాయకత్వంలో పానీ - పూరీ గో బ్యాక్



అనే నినాదంతో రాష్ట్రం లో మరో తెలంగాణ అస్తిత్వ ఉద్యమ ఆవిర్భావ సభ జరుగుతుందని తెలిపారు. బతుకు దెరువుకోసం తెలంగాణ కు వచ్చి ఆర్థిక పరిపుష్టి సాధించి, బరితెగించి దాడులకు దిగుతున్న ఉత్తరాది మార్వాడీల పెత్తనాన్ని ప్రశ్నిస్తూ, జరుగుతున్న ఈ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న తెలంగాణ వర్తక సంఘం మరియు స్థానిక వ్యాపారులు, ప్రజా సంఘాల నాయుకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# సరోజిని వృద్ధాశ్రమంలో ఘనంగా చేతన పుట్టినరోజు వేడుకలు

భద్రాచలం, ఆగస్టు19 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: భద్రాచలంలోని కూనవరం రోడ్డులో ఉన్న సరోజిని వృద్ధాశ్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ తన కుమార్తె చేతన భూక్యా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్, పట్టణ ప్రముఖులు కొప్పుల మురళి, జిందా ముఖ్య అతిథులుగా హాజరై అన్నదానం చేశారు. చేతన పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా, ప్రభుత్వ ఉపాధ్యాయులు దారావత్ భాస్కర్, ఆశ దంపతుల కుమారుడు జెస్సిక్ కార్తికేయ పుట్టినరోజు వేడుకలను కూడా ఇదే వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు మాన్ సింగ్, చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, వసంత, భాస్కర్, ఆశ తదితరులు పాల్గొన్నారు. తమ పిల్లల పుట్టినరోజులను వృద్ధాశ్రమంలో జరుపుకోవడం ద్వారా వారు తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.



# భద్రాచలం మండల బిఆర్ఎస్ విస్తృత సమావేశం జయప్రదం చేయండి

**- బి.ఆర్.ఎస్.మండల కన్వీనర్ అకోజు సునీల్ కుమార్**

భద్రాచలం ఆగస్టు 19 నిజం చెప్పుతో చెపుతా న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: నెల 21భద్రాచల పట్టణంలోని తెలంగాణ టూరిజం హెూటల్ లో జరిగే భద్రాచలం మండల టిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణంలోని అన్ని వార్డుల్లో ఉన్న పార్టీ కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, నియోజవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానేరామకృష్ణ ,తాంద్ర వెంకటరమణ తదితర నాయకులు హాజరై ప్రసంగిస్తారని అన్నారు. కావున పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, మహిళా



విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, తెల్లం కామేశ్వరి, ప్రియాంక, అంబటి కర్ర కృష్ణ, బసిబోయిన మోహన్ రావు, పసుపులేటి రమేష్, రావూరి రవి కిరణ్, రాఘవ, బాడిస నాగరాజు, బద్ది బాబి, ఇమంది నాగేశ్వరరావు, నోముల రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

# అజినో మోటో (టేస్టేడ్ సాల్ట్) చైనా ఉప్పు

**- ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో మరియు హెూటల్స్ లో కూరల రుచిని పెంచే ఉప్పు**

ఆగస్టు 19 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధిమన భారత దేశంలో మరియు తెలంగాణ రాష్ట్రంలో అధికంగా వాడబడుతున్న మనం నిత్యం తినే ఫాస్ట్ ఫుడ్లో టేస్టెడ్ సాల్ట్ అనేది ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో వాడుతున్న చైనాఉప్పు ఈ టేస్టింగ్ సాల్ట్ అనేది భారతదేశంలో చైనా నుంచి దిగుమతి అవుతున్నది అవ్వడానికి కారణం ఫేర్టిలైజర్స్ (అజినో మోటో) పేరు మీద వస్తుంది మొక్కలకు వాడే ఎరువుగా దీన్ని దిగుమతి చేసుకుంటున్నారు ఇది చైనా ఒక ప్రత్యేక పథకం కింద భారతదేశంలో యువతని బీపీకి, షుగర్లకి రోగిష్ఠులును చేయడానికి ఒక ప్రయోగంగా భావించబడుతుంది ఈ టేస్టింగ్ సాల్ట్ అనేది ఈ రోజుల్లో ప్రతి ఫంక్షన్లో వంట వాళ్ళు కూడా రాస్తూ ఉంటారు చైనాలో ఇది వాడితే ఉరిశిక్ష విధించే విధానం కూడా ఉంది కానీ భారతదేశంలో దీనికి ఇంకా వెలుగులోకి రానివ్వట్లేదు ఈ టేస్ట్ సాల్ట్ వేసిన, ఏ భోజనం అయినా చాలా రుచికరంగా అనిపిస్తాయి ఈ ఉప్పుతో చేసిన వంటలు సుమారు ఒక 40 రోజులు ఆపైన తిన్నారంటే జీవితాంతం బీపీతో, షుగర్తో బాధపడడం తప్పదు ఈ విషయాన్ని మీడియా మాధ్యమాల్లో చర్చించి దీన్ని వ్యతిరేకించి ఒక మహా ఉ



ద్యమంగా తీసుకొస్తే గాని ఈ భారత దేశంలో బిపి షుగర్ రోగిష్టులు తగ్గరని కొన్ని సామాజిక సంస్థలు కూడా ఢిల్లీలో చర్చించాయి కానీ మన ప్రభుత్వం దీనికి నిమ్మకునీరే ఎత్తినట్టు ఉన్నది ఈ టేస్టెడ్ సాల్ట్ వల్ల మన కొన్ని వేల రుచులను గుర్తించగలిగే మన నాలుక బండ పారిపోవడమే కాకుండా మేధోశక్తిని కూడా నాశనం చేస్తుంది రుచిని ఆస్వాదిద్దామనుకుంటే జబ్బులు కొని తెచ్చుకున్నట్లే అవుతుంది మన భారతీయులకు దీని మీద సరైన అవగాహన ఇంకా రాలేదు దీనిని మన భారతీయులందరికీ తెలియజేయవలసిన బాధ్యత మనందరి పైన ఉంది.

# భారీ వర్షాలపై అప్రమత్తం - కడెం ప్రాజెక్టు ను పరిశీలించిన మంత్రి జూపల్లి





ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 19 (నిజం చెపుతాం) జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టును ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరదనీటి ఇన్ఫ్లో, అవుట్ఫ్లోపై ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ఇప్పటికే 9 కోట్ల రూపాయల నిధులతో మరమ్మతు పనులు పూర్తిచేశామని వెల్లడించారు. వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు, గ్రామాల్లో రహదారులు దెబ్బతిన్నాయని, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారీ వరదల కారణంగా పంట పొలాలు, నివాస గృహాలు, రహదారులు నష్టపోయాయని మంత్రి పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన అనంతరం సంబంధిత శాఖలు సర్వే చేసి, నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక పంపుతాయని, అనంతరం బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. వరద నీటిలో కొట్టుకుపోయిన ఒక మత్స్యకారుని కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి అన్నారు. కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధిపై దృష్టి పెట్టి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమాచారం అందించాలని, అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాగులు, నదులు, ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఎమ్మెల్సీ దండేవిట్టల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు పైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు...**

పోచంపహాడ్ శ్రీరాం సాగర్ జలాశయాన్ని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాజెక్ట్ లోకి వరద నీరు వచ్చి చేరుతుందని, ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సిన అవసం లేదన్నారు. మంత్రి వెంట మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపురావు, తదితరులు ఉన్నారు.

# మెడికల్ క్యాంపు ఏర్పాటు



ఇచ్చోడ ఆగస్టు 19,(నిజం చెపుతాం) భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇచ్చోడ మండల కేంద్రంలోని పి హెచ్ సీ మెడికల్ ఆఫీసరు డాక్టర్ కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు టి టి డబ్ల్యూ ఆర్ జే సీ, ఎ హెచ్ ఎస్ ,గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్లో మెడికల్ , హెల్త్ క్యాంప్ నిర్వహహిచారు.మంగళవారం రాథోడ్ కైలాస్ మాట్లడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయోరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లార్చిన నీళ్ళు తాగాలనీ వంట గదులుమరియు సామాగ్రి లు పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మానంద్ రెడ్డి,సి హెచ్ ఓ రాజుబాయి, పీ హెచ్ యన్ రాథోడ్ కైలాష్, హెల్త్ అసిస్టెంట్ సుధారాణి, పద్మ, ఏఎన్ఎం ఉపాధ్యాయులు, ఆశాకర్యకర్త పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్ ను సందర్శించిన ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 19(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలంలోని జుక్కల్ శివారులోనీ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో గత కొద్ది రోజులుగా విద్యార్థులు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని హాస్టల్ ను సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే హాస్టల్లోని విద్యార్థులతో మాట్లాడుతూ అనారోగ్యానికి గల కారణాలను విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారుఅలాగే పరిశుభ్రతను పాటించాలని కాచి చల్లార్చిన నీళ్లను త్రాగాలని ఇప్పుడు కురుస్తున్న భారీ వర్షాలకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ముందుగానే జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే విద్యార్థులతో అన్నారు అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందివ్వాలని వైద్యుకు ఎమ్మెల్యే సూచించారుఈ కార్యక్రమంలో వారితోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకారణాలు గుర్తింపు శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి






సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 19(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకారణాలు గుర్తింపు శిబిరంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోనే మన నారాయణఖేడ్ నియోజకవర్గంకి మోడల్ భవిత సెంటర్ గా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని ఎంపిక చేసినందుకు జిల్లా కలెక్టర్ గారికి మరియు జిల్లా విద్యాధికారి గారికి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలుఅలాగే ప్రతి ఒక్క విద్యార్థి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. దివ్యాంగుల కోసం సాదర శిబిరం క్యాంపు కోసం సంగారెడ్డి కి వెళ్ళాల్సి వస్తుందని సాదర శిబిరన్నీ నారాయణఖేడ్ నియోజకవర్గం లో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తదితర మండల ఎంఈఓ, దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, అశోక్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఏఈ ని కలిసి విద్యుత్ సమస్యలపై చర్చించిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 20 (నిజం చెపుతాం) ఉప్పల్ డివిజన్ లోని ఓల్డ్ భరత్ నగర్ కాలనీలో గల విద్యుత్ సమస్య గురించి ఉప్పల్ ఏఈ తో కలిసి సమస్యలను తెలియడం జరిగినది, దీనికి ఎఈ సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మరియు బీఆర్ఎస్ నాయకులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# శ్రీ కోదండ రామాలయంలో,శ్రీ మహాలక్ష్మి హెూమం

**- శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో**



నేరేడుచర్ల, ఆగస్టు 19/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల లోని నూతన శ్రీ కోదండ రామాలయంలో శ్రావణమాసం సందర్భంగా మంగళవారం శ్రీ మహాలక్ష్మి హెూమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ పూజారి బృందావనం తేజ ఆధ్వర్యంలో మొదట ఆలయం ఆవరణలో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం చేసి పూలమాలలతో తమలపాకులతో అలంకరించారు. అనంతరం ఆలయ మంటపం లో నవగ్రహ హెూమము శ్రీ మహాలక్ష్మి హెూమము శ్రీ మన్య సూక్త హెూమము మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అన్నప్రసాద వితరణ చేశారు. అత్యధిక సంఖ్యలో భక్తులు హెూమంలో పాల్గొని ఆలయంలోని మూల విరాట్ లను దర్శించుకున్నారుఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణారావు, ఉప్పల కృపాకర్, యడవల్లి వెంకటరెడ్డి, పొనుగోటి జంగారావు,చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి,జెట్టి వెంకటేశ్వర్లు, రిటైర్డ్[illegible] కొణతం వెంకట్ రెడ్డి, కొణతం చిన్న లచ్చిరెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, దేవేందర్, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, కొణతం చిన్న సీతారాంరెడ్డి, పేర బోయిన వీరయ్య, తాటికొండ నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, భరత్, గెల్లిలక్ష్మీనారాయణ,కందిబండ శ్రీనివాసరావు, కాంపెల్లి నారాయణరెడ్డి, పులిజాల రంగనాయకమ్మ, కొణతం విజయలక్ష్మి, తడకమళ్ల అరుణ, తాటికొండ పులమ్మ, పొనుగోటి శోభ, నిమ్మగడ్డ అన్నపూర్ణ, వేమూరి నాగవేణి, నాగులపాటి వనజ, మాశెట్టి విశాలక్ష్మి, తాటికొండ అనసూర్య, నక్క రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది

**- చావా వెంకట్రామారావు ఆధ్వర్యంలో చేరికలు**



ఆగస్టు 19 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధిజూలూరుపాడు మండలం కాకర్ల గ్రామ పంచాయితీ శివారు దుబ్బ తండా గ్రామం నుండి సుమారు 25 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి అన్నా అంటే నేనున్నానంటూ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా వారి కష్టసుఖాల్లో తను భాగస్వామిఐ మీకోసం నేనున్నానని భరోసా ఇస్తున్నారు ప్రజల కష్టాలు తెలిసిన ఎమ్మెల్యే సమక్షంలో చేరటం చాలా సంతోషంగా ఉంది అని చెప్పున్నారు కాంగ్రెస్ పార్టీలోకి వైరా ఎమ్మెల్యే పేదల పెన్నిధి రాందాస్ నాయక్ సమక్షంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీనాయకులు చావా వెంకటరామారావు అనే పేరు కొత్తగా వినవదేది కాదు ఇది మండలంలో చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవారి వరకు సుపరిచితమైన పేరు దానికి తోడు ఆయన తండ్రి చావా సత్యం (మండల ప్రజల వెలుగు రేఖ) దళిత పీడిత హరిజన గిరిజన ప్రజల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిన నాయకుడు తండ్రికి తగిన తనయుడు వారిని అనుకరిస్తూ చాలామంది అతని వెంట నడిచేందుకు సిద్ధంగా ఉంటారు పేద బడుగు బలహీన వర్గాల వారి కష్టసుఖాలు తెలిసినవారు వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోచేరటం జరిగింది గత ఎలక్షన్లో గెలిచిన ఒక వ్యక్తి ప్రశ్నించిన వారిపై దాడి చేస్తూ కాకర్ల గ్రామం అంతా పగ ప్రతీకారాలతో ఆయన గ్రామం అంతా పరాక్రమాలు వెదజల్లడం జరిగింది భజన సంఘం చెప్పినట్లు విని కార్యక్రమంలో జిల్లా ఓబీసీ చైర్మన్ అల్లాడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ చరిత్రలో కొత్త అధ్యయనాన్ని సృష్టించిన క్రీడాకారున్ని అభినందించిన సర్కిల్ ఇన్స్పెక్టర్

**- సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి**




భద్రాచలం ఆగస్టు 19 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కేరళ రాష్ట్రంలో ఆగస్టు 2 నుండి 7 వరకు జరిగిన జాతీయ స్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా చరిత్రలో సరికొత్త అధ్యయనాన్ని సృష్టించడమే కాకుండా 4 బంగారు పతకాలు సాధించిన భద్రాచలం సిటీస్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావు ను భద్రాచలం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73 సంవత్సరాల వయసులో హార్ట్ బైపాస్ సర్జరీని సైతం లెక్కచేయకుండా ఆరు నెలల అనతి కాలంలోనే జిల్లా, రాష్ట్రస్థాయిలో సత్తా చాటి కేరళ రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో నాలుగు బంగారు పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలను తెచ్చారని ఈ సందర్భంగా తెలిపారు.పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని గుర్తు చేశారు. డివి శంకర్రావుకు శిక్షణ ఇచ్చిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి వి రామిరెడ్డి ని మరియు మరొక ఇంటెన్సివ్ ట్రైనర్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ని మరియు ప్రత్యక్షంగా పరోక్షంగా ఆయన వెంటే ఉండి నిత్యం నడిపించే మహంతి వెంకటకృష్ణాజీని, గురులోతు శోభనాయక్ ని కూడా అభినందించడం జరిగింది. ఇంటర్నేషనల్ పోటీల్లో కూడా రాణించి ఇండియాకు మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. దెబ్బై మూడు సంవత్సరాల వయస్సు లో జాతీయ స్థాయి లొ బంగారు పతకాలు సాధించి యువత కి ఆదర్శం గా నిలిసిన వ్యక్తి అని సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమం లొ ఎస్ ఐ రామకృష్ణ, ఎస్ ఐ గంజి స్వప్న కోచ్ జి వి రామిరెడ్డి, డాక్టర్ శివ రామ కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఐదో వార్డ్ ఎన్టీఆర్ నగర్ లో డెంగ్యూ మలేరియా పై అవగాహన ర్యాలీ

**- మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో**



నేరేడుచర్ల,ఆగస్టు 19/ నిజం చెపుతాం న్యూస్:డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 79 వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 19.08.2025 మంగళవారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 05వ వార్డులోని నేతాజీ నగర్, ఎన్టీఆర్ నగర్ నందు తడి చెత్త మరియు పొడి చెత్త మీద అవగాహన మరియు ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించి, డెంగ్యూ %c% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సిందిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. 05వ వార్డులోని నేతాజీ నగర్, ఎన్టీఆర్ నగర్ నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించటం జరిగినది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి[illegible]సంఘాలు ఏర్పాటు చేయుటకు మరియు స్ట్రీట్ వెండార్స్ సంఘాల గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్. పి లు సర్వే నిర్వహించటం జరిగినది. 05వ వార్డులోని నేతాజీ నగర్, ఎన్టీఆర్ నగర్ నందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కానీ ఇండ్లను గుర్తించుటకు మరియు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. ఈ కార్యక్రమంలో[illegible] అశోక్ రెడ్డి[illegible] అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పిలు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘ సభ్యులు, వార్డ్[illegible]జలుతదితరులు ం.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల ఆత్మీయ కలయిక....




**- మారబోయిన రవి యాదవ్.**

శేరిలింగంపల్లి, ఆగస్టు 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు అనగా 19/08/2025న ఆల్విన్ క్రాస్ రోడ్స్ అతిథి బ్యాంకెట్ హాల్ లో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ నెల 24 ఆదివారం రోజున కేటీఆర్ అధ్యక్షతన జరగనున్న ఆత్మీయ సమావేశానికి సన్నాహకంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. 24వ తేదీ మీటింగ్ కోసం స్ట్రాటజీ ప్లానింగ్,నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలపరచాలని మరింత పెంపొందించే చర్చలు, ప్రధాన మీటింగ్ కు సిద్ధపడే విధంగా చేయడం జరిగింది. "ఈ సమావేశం విజయవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని నాయకులు ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు.నియోజకవర్గం భవిష్యత్తు కార్యాచరణ మరియు పార్టీ అభివృద్ధి కి సంబంధించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, పురుషోత్తం యాదవ్,వాళ్ళ హరీష్, మిద్దెల మల్లారెడ్డి, కే.ఎన్. రాములు, గోపరాజు శ్రీనివాస్ రావు, వసంత్, శ్రీకాంత్, రోజా, వెంకట్, బాబు మియా, రవీందర్ యాదవ్, ఎర్రబెల్లి సతీష్ రావు, కిరణ్ యాదవ్, అల్లావుద్దీన్, సంతోష్ 106 డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు మరియు శేరిలింగంపల్లి అన్ని డివిజన్ ల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది."జై తెలంగాణ! జై కేసీఆర్! జై బీఆర్ఎస్!" మీ, మారబోయిన రవి యాదవ్. గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం.



# పల్లెలో ,ఆర్ యంపి,లే పట్టుకొమ్మలు

**- 429 జీవోను మళ్లీ అమలు చేసి ట్రైనిగ్ ఇవ్వాలి**
**- రాష్టా ప్రభుత్వం ఆర్ యం పి లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి**
**- ఆర్ యం పి ల మండల అధ్యక్షులు యంగల గౌతం**




బోనకల్ ఆగస్టు 19 నిజం చేపుతాం ప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందించడంలో ఆర్ఎంపీల పాత్ర చాలా ఉందని జిల్లా ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు తన అభిప్రాయం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఆర్.ఎం.పి గోపి నివాసం వద్ద ఆర్.ఎం.పి సంఘం మండల అధ్యక్షులు యంగల గౌతం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ తెలంగాణలోని ఆర్ఎంపీలకు వైజ్ఞానిక శిక్షణ ఇచ్చి అధికారిక సర్టిఫికెట్లను ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు ప్రాథమిక స్థాయిలో వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ, పీఎంపీల సేవలను మెరుగుపరచాలన్నారు.గత ప్రభుత్వంలో ఇచ్చిన 429జీవోలను అమలు చేసి వాళ్లకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేసి వాళ్ళ స్థాయిలో వైద్యం అందే విధంగా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు.పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం చేస్తున్న వాళ్లపైన కేసులు బనాయించడం,అరెస్టు చేయడం అనేది ఈ సమస్యకు పరిష్కారం కాదన్నారు.

సంఘం మండల అధ్యక్షులు యం గౌతం మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తమకి ఇచ్చిన జీవోలు అమలు చేసి ఆర్ఎంపీలకు పరిధి విధించి ఆ పరిధిలో వైద్యం చేసే విధంగా చేయడమే దానికి సరైన పరిష్కార మార్గమని తెలిపారు,దాడులు జరుగుతున్నాయని వైద్యవృత్తికి దూరంగా ఉండకుండా ప్రాథమిక చికిత్స అందిస్తూ జాగ్రత్తలు పాటించాలన్నారు, సంఘ సభ్యులకు అన్నివేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోజిల్లా సెక్రేటరీ శ్రీనివాసు,జిల్లా సభ్యులు హాసన్,జేడీ మూర్తి,కాశిం ఎస్కే,బోనకల్ మండల కార్యదర్శి బాలు,మండల సభ్యులు కర్ణం,సుధాకర్ వివిద మండలాలనుండి వచ్చిన ఆర్ యం పి అధ్యక్షులు, ఆర్ యం పి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనరు.

# ఈ నెల 25 న శేరిలింగంపల్లికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాక..



శేరిలింగంపల్లి, ఆగస్టు 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - వికలాంగులకు 6000/- వితంతు వులకు. 4000/- వృద్దులకు.4000/ చేయూత పని వారికి అందరికి ఫించన్లు పెంచాలని ప్రధాన డిమాండ్.. సెప్టెంబర్ 09 హైదరాబాద్ పేరెడ్ గ్రౌండ్ లో జరిగే వికలాంగులు,వృద్ధులు,వితంతువుల లక్షలాది మంది తో జరిగే మహాగర్జన భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నియోజకవర్గాల వారీగా జరిగే సన్నాహక సదస్సులను విజయవంతం చేయాలని ఈ నెల 25న శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వికలాంగులు,వృద్ధులు, వితంతువులు సన్నాహక సదస్సును నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని శేరిలింగంపల్లి ఇంచార్జి శ్యామ్లెట్ గణేష్ మాదిగ పిలుపు నివ్వడం జరిగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న పెన్షన్ దారులు, పెన్షన్ రాని వారు అందరూ కలిసి పెద్ద ఎత్తున తరలి రావాలి అని శేరిలింగంపల్లి ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జి శ్యామ్లెట్ గణేష్ మాదిగ ఈ సందర్భంగా తెలిపారు.

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- నష్టపోయిన పంట పొలాలలను పరిశీలిస్తూ బైకుపై ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సుడిగాలి పర్యటన**
**- రూ. 25 వేల నష్టపరిహారం కొరకు వచ్చే అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావిస్తా**
**- ప్రభుత్వంపై ఒత్తిడి వచ్చేలా నష్టపరిహారం విషయాన్ని కేసీఆర్, కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తా**



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి ప్రేమేందర్ ఆగస్టు 19 ( నిజం చెపుతాం ): భారీ వర్షాలతో నీట మునిగిన పంట పొలాలలను పరిశీలించేందుకు మంగళవారం భీంపూర్ మండలంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ బైకుపై సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని మహారాష్ట్ర బార్డర్ లో గల కరంజి గోముత్రి అంతర్గావ్ అర్లి వడూర్ గుబిడి ధనోర భీంపూర్ కరణ్ వాడి పెన్ గంగా ప్రభావిత గ్రామల్లో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని ధైర్యం కల్పించారు. నష్టపోయిన ప్రతీ రైతుకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని తెలిపారు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి వచ్చేలా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి రైతు పక్షపాతి కేసీఆర్ గారి దృష్టికి తోసుకెళ్తానని తెలిపారు. వీరి వెంట అధికారులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ కలయిక







**- కొమిరిశెట్టి సాయిబాబా.**

శేరిలింగంపల్లి,ఆగస్టు 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈరోజు అనగా 19/09/2025న అల్విన్ క్రాస్ రోడ్స్ అతిధి బ్యాంకెట్ హాల్ లో శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ నెల 24 ఆదివారం రోజున కేటీఆర్ అధ్యక్షతన జరగనున్న ఆత్మీయ సమావేశనికి సన్నాహకంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ఆదివారం సమావేశం కోసం విస్తృతంగా చర్చించడం మరియు సూచనలు సలహాలు తెలుసుకోవడం జరిగింది.నియోజకవర్గం భవిష్యత్తు కార్యాచరణ మరియు పార్టీ అభివృద్ధి కి సంబంధించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ,వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ మరియు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు, పురుషోత్తం యాదవ్,వాళ్ళ హరీష్, మిద్దెల మల్లారెడ్డి, రవీందర్ యాదవ్,సతీష్ రావు, రవి యాదవ్, జమీర్, రోజా, కిరణ్ యాదవ్, బాబు మియా, భద్రయ్య, రాగం జంగయ్య యాదవ్, అంజమ్మ, దార్గుపల్లి నరేష్, శామ్లెట్ శ్రీనివాస్ మరియు శేరిలింగంపల్లి అన్ని డివిజన్ ల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఐటిడిఎ పిఓకి నోటీసు ఇచ్చిన పిఎంహెచ్ హాస్టల్ వర్కర్లు



భద్రాచలం ఆగస్టు 19 (నిజంచెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గిరిజన సంక్షేమ శాఖ పోస్టుమట్రిక్ హాస్టల్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ గిరిజన కార్మికులకు 10 నెలలుగా జీతాలు లేవు జీతాలు చెల్లించాలని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందన కరువైంది ఈ నేపథ్యంలో తమ సమ్మె చేస్తున్నామని ఐటిడిఏ పిఓ,కి సిఐటియు ఆధ్వర్యంలో పీఎంహెచ్ హాస్టల్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ మంగళవారం సమ్మె నోటీసులు అందజేసింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మచారి మాట్లాడుతూ ఎమ్మెల్యేలు మంత్రులు ప్రతినెల ఒకటో తారీఖున జీతాలు తీసుకుంటున్నారని వారికి జీతాలు ఇవ్వటానికి మాత్రం ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉంటాయి కానీ గిరిజన కార్మికులకు 10 నెలలుగా జీతాలు ఇవ్వటానికి డబ్బులు లేవాఅని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గిరిజన కార్మికుల కంటే రాష్ట్రంలో ఉన్న ఎమ్మెల్యేలు ,మంత్రులు పేదవాళ్ల అని సిఐటియు ప్రశ్నించింది .ఇప్పటికే అనేకసార్లు జిల్లాలోని గిరిజన ఎమ్మెల్యేలకు హాస్టల్ వర్కర్ల గోడు వెళ్ళబోసుకున్న ఒక్క ఎమ్మెల్యే కూడా హాస్టల్ వర్కర్ల జీతాల సమస్యపై నోరు విప్పలేదని సిఐటియు పేర్కొన్నది .గిరిజనుల ఓట్లతోటి గెలిసి గిరిజన కార్మికుల సమస్యల గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేని నిస్సహాయ స్థితిలో గిరిజన ఎమ్మెల్యేలు ఉన్నారా అని సిఐటియు ప్రశ్నించింది .10 నెలలుగా జీతం లేకుండా కార్మికులు ఎలా బతుకుతారు? ఆ కుటుంబాలు ఎలా జీవనం సాగిస్తాయి అనే కనీస సోయి కూడా రాష్ట్రస్థాయి అధికారులకు ,మంత్రులకు లేకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్యగా సిఐటియు పేర్కొన్నది. గిరిజనుల కోసమే తాము ఉన్నామని ఊకదంపుడు మాటలు చెబుతున్న జిల్లాలోని ముగ్గురు మంత్రులకు పది నెలలుగా జీతాలు లేవన్న సంగతి ఇప్పటికి పది సార్లు విన్నవించినా ఒక్క మంత్రి కూడా సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోకపోవడం బాధ్యత రాహిత్యం కాదా అని సిఐటియు ప్రశ్నించింది. రోజుకి 14 గంటలకు పైగా పనిచేస్తున్నప్పటికీ ప్రస్తుతం ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సమస్యపై ఆగస్టు 12వ తేదీన హైదరాబాద్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలోనూ గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ,కి ప్రజా భవన్ లో అధికారులకి ముఖ్యమంత్రి, కార్యాలయంలోనూ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కార్యాలయంలోనూ వినతి పత్రాలు అందజేశామని సిఐటియు నాయకులు పేర్కొన్నారు ఏ అధికారి దగ్గరికి వెళ్లిన ప్రభుత్వం బడ్జెట్ కేటాయించలేదని సమాధానం చెబుతున్నారని సిఐటియు పేర్కొన్నది ఈ అధికారులు మంత్రులు ప్రజాప్రతిని సమాధానాలు వింటుంటే ప్రభుత్వం అంటే ఏమిటో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం అంటే ప్రజాప్రతినిధులు అధికారులు మంత్రివర్గం మంత్రులు కాదా అని సిఐటియు ప్రశ్నించింది 10 నెలలుగా బడ్జెట్ కేటాయించలేని దుస్థితి ప్రభుత్వానికి ఉన్నప్పుడు ఎందుకు హాస్టల్లో నడుపుతున్నారో కార్మికులతో ఎందుకు వెట్టిచాకిరి చేయిస్తున్నారు సమాధానం చెప్పాలని సిఐటియు ప్రశ్నించింది ఇప్పటికే అనేకసార్లు ప్రభుత్వానికి రాష్ట్రస్థాయి అధికారులకు విజ్ఞప్తులు చేసిన పట్టించుకోలేదు కాబట్టే తమ సమ్మె చేయాలని నిర్ణయించుకుని నోటీసు అందజేశామని ఇప్పటికే రెండు సార్లు సమ్మె నోటీసు ఇచ్చామని దీని కొనసాగింపుగా ఆగస్టు 23 తర్వాత నుంచి ఏ రోజు నుండైనా తమ సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంగళవారం ఐ టి డి ఏ పీవో,కి తెలియజేశారు స్పందించిన ఐటీడీఏపీఓ ఆగస్టు 22 వరకు వేసి చూడమని ఆ తర్వాత నిర్ణయం తీసుకోండని చెప్పారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఐటీడీఏ బడ్జెట్ నుండైనా ఒక ఐదు నెలల జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటే తాము సమ్మె గురించి పునరాలోచన చేస్తామని సిఐటియు నాయకులు పిఓపి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు సిఐటియు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హీరోలాల్ పట్టణ నాయకులు భూపేందర్ పి ఎం హెచ్ హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జలంధర్ జయ తిరుపతమ్మ రామ స్వరూప లక్ష్మి సుగుణ జ్యోతి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# జానకిపురంలో గోడ గడియారాలు పంపిణీ కార్యక్రమం

**- కార్యక్రమంలో పాల్గొన్న క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు**




బోనకల్ ఆగస్టు 19 నిజ%శీ% చేపుతాం ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఫోటోతో ఉన్న గోడ గడియారాలు నియోజకవర్గ వ్యాప్తంగా పంపిణీ జరుగుతున్న నేపథ్యంలో, సోమవారం బోనకల్ మండలం జానకిపురం గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆళ్ళ లాయర్ బాబు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జయరాజు, మాజీ సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



హుజూర్ నగర్ ఆగస్టు 18 నిజం చెపుతాం న్యూస్ 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజూర్నగర్ పట్టణ ఎస్సైబండి మోహన్ బాబు విచ్చేసినారు హుజుర్ నగర్ మండల కేంద్రంలో టౌన్ హాల్ నందు కెమెరా సృష్టికర్త లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బండి మోహన్ బాబు ని ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులందరూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఫోటోగ్రాఫర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుం

# బొగ్గు పెన్షన్ దారుల భారీ ప్రదర్శన ను జయప్రదం చేయండి..




రామగుండం ఆగస్టు 19,( నిజం న్యూస్ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్.బొగ్గు గని కార్మికుల పెన్షన్ పెంచాలని, సి.పి.ఆర్.ఎం.ఎస్ స్కీం లో మార్పులు చేయాలనీ డిమాండ్ చేస్తూ..ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోల్ మైన్స్ పెన్షన్ -1998 స్కీం సవరించి,కరువు భత్యం తో కూడిన పెన్షన్ పెంచాలని,కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్ మెడికల్ స్కీం లో మార్పులు చేసి అధికారులకు,ఉద్యోగులకు ఒకే రీతిన వైద్య సదుపాయం కల్పించాలని ఇతర సమస్యల పరిష్కారం కొరకు15 సెప్టెంబర్ 2025 న కోల్ కత్తా లోని కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టాలని,సోమవారం రాత్రి ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ పి కే సింగ్ రాథోర్ జూమ్ మీటింగ్ లో నిర్ణయం చేసినారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు.ఈ మీటింగ్ లో..సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు,ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ పాల్గొని,ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలిపామని ఆయన అన్నారు.కనుక సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు ఇట్టి ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఒక ప్రకటన లో కోరారు.

# సోదరి మృతితో విషాదంలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు...

నందమూరి కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అగ్రనటుడు బాలకృష్ణ సోదరుడు నందమూరి జయకృష్ణ అర్ధాంగి పద్మజ మంగళవారం కన్నుమూశారు. ఈ వార్త తెలియగానే నందమూరి, దగ్గుబాటి కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి, ఆవేదనకు లోనయ్యారు. కుటుంబ సభ్యురాలి మరణం పట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద వార్త తెలియగానే నందమూరి బాలకృష్ణ తన సోదరుడు జయకృష్ణ నివాసానికి చేరుకున్నారు.అక్కడ ఇప్పటికే సోదరి మరణంతో తీవ్ర దుఃఖంలో ఉన్న తన బావ దగ్గుబాటి వెంకటేశ్వరరావును చూసి చలించిపోయారు. ఈ కష్ట సమయంలో ఆయనకు అండగా నిలిచారు. దగ్గుబాటిని దగ్గరకు తీసుకుని పరామర్శించి, ధైర్యం చెప్పారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బాధితులకు భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్

కొత్తగూడ, ఆగస్టు 19 నిజం న్యూస్ కొత్తగూడ మండల కేంద్రంలో మంగళవారం బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ, మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధితులు అనారోగ్యంతో ఆసుపత్రి పాలై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) గారికి విన్నవించగా, ఆమె తక్షణమే స్పందించి రూ.3,45,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించారని తెలిపారు. బాధితులకు అతి తొందరగా సహాయాన్ని అందించి భరోసాగా నిలిచిన సీతక్క గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, పార్టీ ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, గాంధీనగర్ పెద్దమనిషి మల్లెల బాబు, నాయకులు బానోత్ ఈర్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఫర్టిలైజర్ షాప్, పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, ఆగస్టు, 19 (నిజం న్యూస్) మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, డోర్నకల్ మండలంలో విస్తృతంగా పర్యటించారు,మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాల, ఫర్టిలైజర్ షాప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న పిల్లలకి నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ క్లాసుల ద్వారా తరగతుల నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టు వారీగా పిల్లలకు అర్థమయ్యే విధంగా విద్యా బోధనలు అందించాలన్నారు, ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని, పాఠశాల పరిసరాలు డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ మరుగుదొడ్లు తదితర ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం నిత్యం సానిటేషన్ నిర్వహించాలని ఆదేశించారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలన్నారు పిల్లల విద్యాసామర్థ్యాలను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు, జిల్లాలో యూరియా కృత్రిమ కొరత సృష్టించద్దని, అధిక ధరలకు అమ్మ వద్దని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియాను అమ్మకాలు జరపాలని, రైతులకు అందుబాటు సమయాలలో సంబంధిత ఫర్టిలైజర్ షాపులను ప్రారంభించాలని, ఆన్లైన్ విధానం ద్వారా మాత్రమే రైతు యొక్క వివరాలు పాసుబుక్ ఆధార్ కార్డు ద్వారా అమ్మకాలు జరపాలని, దుకాణంలోని ఆన్లైన్ ఓపి ఎమ్మెస్, ఫిజికల్ గోడౌన్ నిలువలు కచ్చితంగా ఉండాలన్నారు,స్వయంగా రిజిస్టర్ లను పరిశీలించి ఖచ్చితమైన సమాచారం రైతులకు చేరవేయాలని ఆరోజు స్టాక్ వివరాలు రావలసన స్టాక్ వివరాలు అన్ని రైతులకు విషయ సూచిక ద్వారా తెలియజేయాలన్నా,నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని, ప్రస్తుతం రైతులు వేసుకున్న పంటలకు అనుగుణంగా ఫర్టిలైజర్స్ మందుల వినియోగం పూర్తిగా తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు,వానాకాలం సీజన్ లో విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలని, నిత్యం ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు, మందుల స్టాక్ వివరాలు సిబ్బంది హాజరు వివరాలు ఆయన పరిశీలించారు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజన్కు అనుగుణంగా వైద్య కార్యాచరణ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత సిబ్బందిని ఆదేశించారు, జిల్లాలోని ప్రత్యేక అధికారులందరూ వారికి కేటాయించిన మండలాలలో వర్షాకాలం వరదల కారణంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని సిద్ధంగా ఉండాలని, ప్రతి ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ నిర్వహించి, యూరియా నిలువలను సరిచూసుకోవాలన్నారు, వసతి గృహాలు, పాఠశాలలు క్రమం తప్పకుండా సందర్శించాలన్నారు,ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డోర్నకల్ తహసిల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

# యూరియా స్టాక్ పాయింట్ తనిఖీ

**%-% జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్**

జడ్చర్ల ఆగస్టు 19, (నిజం చెపుతాం) మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ జడ్చర్ల పత్తి మార్కెట్‌లోని యూరియా స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే యూరియా విక్రయాలు జరుగుతున్నాయా లేదా అనే అంశాలను ఎస్పీ పరిశీలించారు. ఈ తనిఖీలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశం, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ శ్రీనివాస్, టౌన్ ఎస్ఐ జయప్రసాద్ పాల్గొన్నారు



# సీపీస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1 న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలి

**- కీసర రమేష్ రెడ్డి పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 19 నిజం న్యూస్ సెప్టెంబర్ 1వ తేదీ పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పిఆర్టీయూ టిఎస్ ఆధ్వర్యములో సెప్టెంబర్ 01 వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి,మరిపెడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఈ.అనంతరావు మరిపెడ పిఆర్టీయూ శ్రేణులతో కలిసి మధ్యాహ్న భోజన విరామ సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ నందు గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది అన్నారు. సీపీస్ ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని, సీపీస్ రద్దు అయ్యేంత వరకు పి ఆర్టీయూ పోరాటం సాగిస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసే ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న జరిగే ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమానికి ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జనరల్ సిఎల్ రోజ్, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేస్తున్నందున మండలం లోని పిఆర్టీయూ ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో హాజరై ధర్నాని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి సిపిఎస్ రద్దు చేయాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వానికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్,మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ రాష్ట్ర బాధ్యులు దోమల లింగయ్య,సునీల్ కుమార్,దత్త ప్రసాద్,జిల్లా బాధ్యులు గండి. కరుణాకర్,సరోజ,గుర్రం వెంకన్న,మండల బాధ్యులు లెనిన్,రవి,జహేదా బేగం,శ్రీను,మంగిలాల్,వెంకటేశ్వరావు, రాజకుమారి,స్వప్న,శౌరి నివేదిత,ప్రకాష్,శ్రీశైలం,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# బోనాల ఉత్సవాలలో కౌన్సిలర్ నందకిషోర్ గౌడ్

జడ్చర్ల ఆగస్టు 19, (నిజం చెపుతాం) పాత బజార్ శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న 13వ వార్డ్ కౌన్సిలర్ నందకిషోర్ గౌడ్ , ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు జడ్చర్ల లో పోచమ్మ తల్లి బోనాలు అంటే గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి మహిళలు భక్తి శ్రద్ధలతో సమర్పించే ఒక పండుగ. ఈ పండుగలో, మహిళలు తమ తలలపై బోనాలను పెట్టుకొని, డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో, పోతరాజుల విన్యాసాలతో ఊరేగింపుగా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లిస్తారు.



# పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

**%-% ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**

జడ్చర్ల ఆగస్టు 19, (నిజం చెపుతాం)ఊర్కొండ మండలానికి 163 కొత్త రేషన్ కార్డులు, 1619 పాత కార్డులకు ఆడిషన్స్ పూర్తిగుడియాన్ పల్లి, మాదారం గ్రామాలకు రూ.12 లక్షలతో అంగన్వాడి భవనాల మంజూరుప్రజా ప్రభుత్వంలో ఎవరూ ఆకలితో ఉండరని హామీ ఎమ్మెల్యేరాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యంమనీ జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. ఊర్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు.మా ప్రభుత్వానికి పేదల సంక్షేమమే ప్రథమ కర్తవ్యం. అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నాం. రేషన్ కార్డు కేవలం ఒక పత్రం కాదు, ఇది పేద కుటుంబానికి భరోసా, భవిష్యత్తుకు ఆర్థిక బలం. పేదల ఆకలి తీర్చడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో ఇది కీలకం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డూ మంజూరు చేయలేదని విమర్శిస్తూ, అర్హులు ఎన్నో ఏళ్లు ఎదురుచూసినా దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులందరికీ న్యాయం జరుగుతోందని తెలిపారు. మా పాలనలో ఎవరూ ఆకలితో ఉండరని, ప్రతి అర్హుడికి సకాలంలో ప్రభుత్వం అందించే లబ్ధి చేరుస్తాం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఊర్కొండ మండలానికి 163 కొత్త రేషన్ కార్డులుమంజూరు చేయడం, 1619 పాత రేషన్ కార్డుల్లో ఆడిషన్స్ పూర్తయ్యాయని వివరించారు.ఇప్పటికే గుడియాన్ పల్లి, మాదారం గ్రామాలకు 12 లక్షల నిధులతో అంగన్వాడి భవనాలు మంజూరు కావడం జరిగిందని చెప్పారు. కొల్లాపూర్ సభ అనంతరం సీఎం ఊర్కొండ మండలంలోని ప్రతి గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులపై ప్రైవేట్ సర్వే చేయించాలని ఆదేశించారని గుర్తుచేశారు.మండల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో , ఎమ్మార్వో , స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ కేబుల్ ఆపరేటర్స్,ఎన్ పి డి సి ఎల్ అనుమతి తీసుకోండి..

రామగుండం ఆగస్టు 19, (నిజం న్యూస్) ఖని:ఏ.డి వెంకటేశ్వర్లు సూచన..కేబులు మరియు ఇంటర్నెట్ నె ట్ యాజమాన్యాలకు ఎన్ పి డీ సీ ఎల్ సంస్థ తరఫున, విన్నపం,విజ్ఞప్తి. తమరి కేబుల్స్ ప్రతి పోల్స్ కు రామగుండం కార్పొరేషన్ పరిధిలో.. అస్తవ్యస్తంగా,బాక్సులు కూడా పోల్స్ కు కట్టి ఉన్నాయి.దానివలన మా సిబ్బందికి పని చేయడానికి కష్టతరంగా ఉ ండి.. ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉ న్నాయి. అలాగే కేబుల్స్ రోడ్లకు అతి



తక్కువ ఎత్తులో ఉండి,దేవుని రథయాత్రలకు మరియు శుభకార్యాల ఊరేగింపులకు చాలా.. ప్రమాదకరం జరిగే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి వాటిని పద్ధతి ప్రకారం ఎన్ పి డీ సీ ఎల్ సంస్థ నుండి,ప్రతి పోల్స్ కు అనుమతి తీసుకొని నెలవారి చార్జీలు చెల్లించ గలరు.లేనియెడల పోల్స్ నుండి..కేబుల్స్ సమాచారం లేకుండా తొలగించ బడును అని, ఒక ప్రకటనలో..
కే.వెంకటేశ్వర్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్.
గోదావరిఖని తెలియజేశారు.
సెల్ నెంబర్. 8712 484 362.

# 100 రోజుల ప్రణాళికలో భాగంగా..వివిధ కార్యక్రమాలు







రామగుండం ఆగస్టు 19, (నిజం న్యూస్) వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా.. మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో..ప్రశాంత్ నగర్ లోని,ప్రజా మరుగు దొడ్ల ఆవరణ లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు.ఫైవ్ ఇంక్ లైన్ లో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై పై అవగాహన కల్పించారు . పారిశుధ్యం పై మరింత అవగాహన పెంపొంది%శీ%చడానికి వాల్ పెయింటింగ్స్ చిత్రించారు.నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించగా ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,మెప్మా సి ఓ శ్వేత,వార్డు అధికారులు,జవాన్లు,ఆర్ పి లు,స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# అక్కల్ చెడలో దొంతి జన్మదిన వేడుకలు

**- గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 19(నిజం న్యూస్) చెన్నారావుపేట మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో నిన్న రాత్రి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ హాజరై, కేక్ కట్ చేసి గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని రమేష్, మాజీ ఉపసర్పంచ్ వీరన్న నాయక్, భూక్య సురేష్, ముత్యం భద్రయ్య, ఇస్లావత్ స్వామి, ఆకుల అశోక్, ఈర్ల వనిత, శ్రీను, భూక్య అరవింద్, బాధవత్ రవితేజ, తేజవత్ భద్రు, తేజవత్ శివ, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్, ఒంటరి బాబు, ఇస్లావత్ రాంచంద్రు, ఒంటరి రాజు, ఒంటరి అశోక్, పులిశెరు వెంకటేష్, బాధవత్ రవి, బోనగిరి ప్రశాంత్, బాధవత్ సురేష్, బాధవత్ శ్రీను, వీరు, మాలోత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్‌ని తనిఖీ చేసిన సిపి





రామగుండం ఆగస్టు 19, (నిజం న్యూస్) యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు:రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపనపల్లి వద్ద యూరియా ఎరువుల అక్రమ రవాణా నియంత్రణ కోసం అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను గత కొద్దిరోజులుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఉన్నతాధికారుల సందర్శనలో భాగంగా,రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...చెక్ పోస్ట్ లో పోలీస్ సిబ్బందితో పాటు, వ్యవసాయ,రెవెన్యూ శాఖల సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ.. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ, యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు.ఇట్టి చెక్ పోస్ట్ వద్ద గత రెండు రోజుల క్రితం యూరియా ను అక్రమంగా రవాణా చేస్తున్న వారిని పట్టుకొని ఓ కేసు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు.కలెక్టర్ ఆధ్వర్యంలో.. వ్యవసాయ,పోలీస్,ఇతర శాఖల అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలను నియమించడం జరిగిందని, అదేవిదంగా జిల్లా సరిహద్దు లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో పాటు 24/7 సిబ్బంది ఎల్లప్పుడూ.. అప్రమత్తంగా ఉంటూ తనిఖీ లు నిర్వహించడం జరుగుతుంది.ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచడం జరిగిందని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం వాహనా తనిఖీ సమయంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,వాహన తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వుంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది హెచ్చరించారు.సీపీ వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్,కోటపల్లి ఎస్సై రాజేందర్,ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే యూరియా పంపిణీ చేయాలి

**- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్**



గూడూరు ప్రతినిధి ఆగస్టు 19 నిజం చెబుతాం రైతులకు ఎరువులు సమయానికి అందేలా చూడాలని గోదాంల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు రైతులు యూరియా బస్తాల కోసం ఇబ్బందులు పడుతున్నారు విషయం తెలుసుకున్న ఎస్పీ గూడూరు మండలంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను తనిఖీ చేసి గోదాములో నిల్వ ఉన్న యూరియా బస్తాలను పరిశీలించారు గోదాముల్లో నిల్వ ఉంచిన ఎరువులను కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే పంపిణీ చేయాలని అన్నారు యూరియా కోసం రైతులకు ఇబ్బంది పడకుండా చూడాలని యూరియా స్టాక్‌ను ప్రభుత్వ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లతో పాటు ప్రైవేట్ డీలర్ల ద్వారా కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు తమ అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని అన్నారు జిల్లాలో యూరియా కృత్రిమ కొరత తలెత్తకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. జిల్లాలో రైతులకు ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం కూడ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు పూర్తిస్థాయిలో యూరియా అమ్మకాలపై పోలీస్ యంత్రాంగం దృష్టి పెట్టిందన్నారు. అన్ని మండలాలకు యూరియా నిలువలు వచ్చేలా ప్రభుత్వం, అధికారయంత్రాంగం కృషి చేస్తుందని, ప్రతి మండలానికి యూరియా లోడ్ లు వస్తాయని, రైతులు కొంత సంయవనం పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు గూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లింగారెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మార్వో నాగ భవాని, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డిసిఓ ఎన్వి రావు, ఏవో అబ్దుల్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా నసుర్లాబాద్ చెరువు అలుగు

**- జిల్లాఎస్పీడి.జానకి, ఐపీఎస్ స్వయంగా పరిశీలన**



జడ్చర్ల ఆగస్టు 19, (నిజం చెపుతాం)గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నసుర్లాబాద్ చెరువు అలుగు పారడంతో, నసుర్లాబాద్ వెళ్ళే రహదారిపై వరద నీరు ప్రవహిస్తోంది. ఈ పరిస్థితిని జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ రాకపోకలకు అంతరాయం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.జిల్లా ప్రజలకు ఎస్పీ సూచనలు:చెరువులు, వాగులు, వంతెనలు మరియు వరద నీరు ప్రవహిస్తున్న రహదారుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.రహదారులపై నీరు ప్రవహిస్తున్న సందర్భంలో వాహనాలను నడపకూడదు.పిల్లలను చెరువులు, వాగులు, వరద నీటి ప్రాంతాలకు వెళ్లనివ్వకూడదు.అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలివర్షాల సమయంలో పుకార్లను నమ్మకూడదు, అధికారుల సూచనలను పాటించాలి.ఈ పరిశీలన కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జడ్చర్ల సబ్ ఇన్స్పెక్టర్ జయప్రసాద్ పాల్గొన్నారు.

# సిపిఐ పోరాట నికి స్పందించిన మున్సిపల్ కమిషనర్

**- నిజాం చెరువు స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన కమిషనర్ డి ఈ గార్లు**

**- నిజాం చెరువు వద్ద ఉన్న స్మశాన వాటిక స్థలంలో పక్కా నిర్మాణం చేపట్టాలని పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులువెలుగు శ్రావణ్ కుమార్ అధ్యక్షతన ఇటీవలే మున్సిపల్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించడం జరిగింది**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, ఆగస్టు, 19( నిజం న్యూస్)అందుకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ గారు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని నాడు చెప్పగా ఇచ్చిన మాట మేరకు నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది, అందుకు సంబంధించిన , భూ సేకరణ, పంచనామా వివరాలుకమిషనర్, డి. ఇ గార్లకు అందించడం జరిగింది, వాటిని పరిశీలించిన అధికారులు సమస్యను పూర్తిగా అర్థం చేసుకొని వీలైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.. అనంతరం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రేశపల్లి నవీన్ గారులి మాట్లాడుతూ ఇచ్చిన మాట మేరకు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బురదమయంగా ఉన్న రోడ్డులో సైతం వచ్చి ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేసిన కమిషనర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కేదాస్ రమేష్, జలగం ప్రవీణ్ కుమార్ , గుడి బోయిన వెంకటేశ్వర్లు, పుచ్చ బాలకృష్ణ,ఆబోతు అశోక్ కుమార్, జూలకంటి వేణు, తదితరులు పాల్గొన్నారు.నర్

# ఖాదర్ పేటలో రేషన్ కార్డుల పంపిణీ

**- కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ మహేందర్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 19(నిజం న్యూస్)చెన్నారావుపేట మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డులను గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ మహేందర్ ఈ రోజు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.గ్రామంలో మొత్తం 40 రేషన్ కార్డులు మంజూరవ్వగా, వాటిలో 10 కార్డులను ఈ రోజు లబ్ధిదారుల చేతికి అందజేశారు. ఈ సందర్భంగా గూడ మహేందర్ మాట్లాడుతూ %-%"గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్ల ఎంతో మంది అర్హులైన కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు నోచుకోలేకపోయారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు" అని తెలిపారు.లబ్ధిదారులు మాట్లాడుతూ "మాకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి రుణపడి ఉంటాం. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు" అని అన్నారు.కార్యక్రమంలో పెండ్లి రాజేందర్, కూస సుదర్శన్, చాపల మధుకర్, ఉప్పుల దేవేందర్, కూస కరుణాకర్, మేడిద అశోక్, పెండ్లి ప్రశాంత్, కూస రవి, చింతం సతీష్, కొత్తపల్లి వెంకటేష్, వైనాల రాజేష్, చెవ్వ యాదగిరి, కేశపాక విజేందర్, నాగేల్లి సాంబయ్య, సింగిరెడ్డి మల్లయ్య, వడ్డే పరమేష్, గూడ రవీందర్, గుణ ప్రవీణ్, అరిగెల రాజేష్, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.లబ్ధిదారుల్లో కూస మమత, గూడ మమత, పెండ్లి రాధిక, చాపల అనిత, అరిగెల హారిక, కూస ప్రియాంక, వడ్డే రాధిక, వైనాల అనిత, వడ్డే విజయ, చింతం యువరాణి తదితరులు ఉన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది అంకుష్, ఎల్లమ్మతో పాటు గ్రామ ప్రజలు కూడా హాజరయ్యారు.

# నానో యూరియా తో అధిక దిగుబడి పొందవచ్చు.



తుర్కపల్లి ,ఆగస్టు 19(నిజం చెపుతాం) : నానో యూరియా తో అధిక దిగుబడి పొందవచ్చు అని ఏఈఓ అన్నారు.మండలంలోని దత్తాయపల్లి రైతు వేదిక నందు, గొల్లగూడెం, పల్లె పహాడ్ గ్రామాల్లో నానో యూరియా పై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ లు మాట్లాడుతూ నానో యూరియా 500 ఏం ఎల్ ఒక ఎకరాకు పై బాటుగా వేసుకోవాలని తెలిపారు .నానో యూరియా వాడకం ద్వారా రసాయన ఎరువులు వాడడం తగ్గించి రైతులకు ఆదాయం పెంచుతుందని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని,అధిక దిగుబడి పొందుటకు తోడ్పడుతుందని అన్నారు. నానో యూరియాలతో నిల్వ ,రవాణా చేయటం కూడా సులభం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు జెస్సి ,తిరుమలరావు, దివ్య, రాకేష్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, రైతులు శ్రీనివాస్ రెడ్డి, భగవంత్ ,ఇస్తారి, ఎరుకల స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తురు గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలకు బియ్యం హార్దిక సహాయం అందుచేత

**- గుర్తురు గ్రామం మాజీ సర్పంచ్ మోత్కూరు రవీంద్ర చారి**



తొర్రూరు ఆగస్టు19(నిజం చెప్పుతాం)పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమన్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవలే మరణించిన పిల్లి ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించి గంగపుత్ర సంఘం సభ్యులతో కలిసి వారి దశదినకర్మకు 50కేజీల బియ్యాన్ని మరొకరు మహమ్మద్ అబ్బాస్ కుటుంబానికి 41 రోజు దశదినకర్మకు 50 కేజీల బియ్యం హార్దిక సహాయం చేసిన గ్రామ మాజీ సర్పంచ్ మోత్కూరి రవీంద్ర చారి .సొసైటీ చైర్మన్ పిల్లి నాగరాజు గంగపుత్ర అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల రంగయ్య, ఉపాధ్యక్షులు ఏర్పుల సాగర్, యూత్ అధ్యక్షులు పంజాల మురళి గౌడ్, కాంగ్రెస్ పార్టీకి దైవ సమానులైన సీనియర్ నాయకులు యూత్ నాయకులు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు యువజన నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు



చింతపల్లి ఆగస్టు 19 నిజం చెపుతాం. మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో మంగళవారం ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు పండుగను నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ దీవెన హరిజన వాసులు అమ్మవారికి శివసత్తులతో బోనాలు ఊరేగింపుగా తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన తాజా మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,తాజా మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ కుర్మేటి బజార్, గౌని జంగయ్య,మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, సింగల్ విండో డైరెక్టర్ అండేకర్ అశోక్,దేవస్థానం కమిటీ చైర్మన్ కుర్మేటి శేఖర్,ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కంబాలపల్లి లాలయ్య,ఐతపాక సుభాష్, కుర్మేటి

ఎ ా ం డ ్ ట ం ్ వ ు ణ , డ ్ ు ే ం ృ ట ి

రామకృష్ణ,వెంకటేష్,తరుణ్,రమేష్,నరసింహ,సుధాకర్, దేవస్థానం కమిటీ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దూకుడు కొనసాగించిన స్టాక్ మార్కెట్ సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల జోరును కొనసాగించాయి. వరుసగా రెండో రోజైన మంగళవారం కూడా కీలక సూచీలు భారీ లాభాలతో ముగిశాయి. జీఎస్టీ హేతుబద్ధీకరణ ఉంటుందన్న సానుకూల అంచనాలు మార్కెట్‌కు కొత్త ఉత్సాహాన్నిచ్చాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు కూడా తోడవడంతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 370 పాయింట్ల లాభంతో 81,644.39 వద్ద స్థిరపడింది.అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 103.70 పాయింట్లు పెరిగి 24,980.65 వద్ద ముగిసింది. మంగళవారం ఉదయం సెన్సెక్స్ 81,39.11 వద్ద గ్యాప్-అప్‌తో ప్రారంభమై, రోజంతా సానుకూలంగానే కదలాడింది. ఒక దశలో 81,755.88 వద్ద ఇంట్రా-డే గరిష్ఠాన్ని కూడా తాకింది.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**- ఫోటో గ్రాఫర్ల ను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 19(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంత రావు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి,ఫోటో గ్రాఫర్ల సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక కళ మాత్రమే కాకుండా భావోద్వేగాలను,అనుభూతులను,జీవితంలోని అద్భుత క్షణాలను సజీవంగా నిలిపే సాధనమని తెలిపారు. ప్రతి ఫోటో వెనుక ఒక కష్టపడే ఫోటోగ్రాఫర్ శ్రమ,ప్రతిభ దాగి ఉంటుందని,సమాజాన్ని స్ఫూర్తిదాయకంగా ఆవిష్కరించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర అపారమైనదని అన్నారు.అనంతరం ఫోటో గ్రాఫర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ భాస్కరరావు,డిపిఆర్ఓ అరుంధతి తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ టిపిజెఏ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల రాజు,ఉపాధ్యక్షులు కృపానగర%శీ% ఫణిందర్,గుజ్జ నరేష్,ప్రచార కార్యదర్శి కర్రె గణేష్,దేశ్ పాండే నరసింహ,కృపానగర%శీ% అభిషేక్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ కాలుష్య నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలి





**- మున్సిపల్ కమిషనర్ వెంకట్రాంరెడ్డి**

చౌటుప్పల్,ఆగస్టు19 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇంటింటి మొక్కలు పంపిణీ కార్యక్రమం 12,13,14,15వ వార్డులలో స్థానిక మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి వార్డు ప్రజలకు మొక్కలు పంపిణీ చేస్తూ,మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని,తమతమ ఇండ్లలో చెట్లను పెంచుకోవాలని,తద్వారా కుటుంబ ఆరోగ్యంతో పాటు ఆనందంగా జీవనం సాగుతుందని,వాతావరణ కాలుష్యం నివారించడంలో మీరు భాగస్వాములు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ సందగళ్ళ విజయ, మేనేజర్ అంజయ్య,వార్డు ఆఫీసర్లు ధనమ్మ,పవన్ కుమార్,ఎన్. కుమార్,బిల్ కలెక్టర్లు హరీష్, మల్లికార్జున్,టీఎంసీ కవిత,పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్,ఆర్ పి జవాన్లు నరసింహ, అంజయ్య,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



చౌటుప్పల్,ఆగస్టు19 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెమెరా సృష్టికర్త "లూయిస్ డాగురె"చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఫోటో,వీడియో గ్రాఫర్లు కేక్ కట్ చేసి,బైక్ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. ఫోటో అనేది ఎల్లప్పుడూ గుర్తుండిపోయేది. అలాంటి ఫోటో తీయడం ఫోటోగ్రాఫర్ గొప్పతపనం ప్రతి ఫోటోగ్రాఫర్ కష్టపడి ముందుకు సాగాలని ఆయన ఫోటోగ్రాఫర్లను కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి గంగాపురం కాటమరాజు గౌడ్, చౌటుప్పల్ మండల అధ్యక్షులు తూర్పునూరి సాయిలు గౌడ్,ప్రధాన కార్యదర్శి సుక్క సామి,సహాయ కార్యదర్శి రోషణ గారి రాఘవేంద్ర గౌడ్, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ చింతల గణేష్,మెట్టు రామచంద్రారెడ్డి,భారత మధు,కందగట్ల కృష్ణ,భీమనపల్లి బలరాం,నల్లంకి మహేష్ గౌడ్,ఎంఎస్ఆర్ రవి,కత్తుల రవి,వరికుప్పల మహేష్,దోర్నాల వాసుదేవ్,వనం రాజేష్,పగిళ్ల,నాని,నూనె నవీన్,శివ చారి,కృష్ణ,బొడిగె ప్రభాకర్,సంతోష్,నిఖిల్ చారి తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన యువజన కాంగ్రెస్ బృందం



**-గురుకులాల్లో నాణ్యమైన భోజనం: బల్ల యాదేశ్**

రాజపేట,ఆగష్టు19(నిజంచెపుతాం)గురుకుల పాఠశాలల్లో పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన బల్ల యాదేశ్ నేత అన్నారు. మంగళవారం మండలంలోని గురుకుల పాఠశాల జిల్లాయువజన కాంగ్రెస్ నాయకులు సందర్శించి. విద్యార్థులకు వడ్డించే ఆరపదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కళాశాల ప్రిన్సిపాల్ ని యువజన కాంగ్రెస్ బృందం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యాదేశ్ మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ బృందం గురుకుల పాఠశాల సందర్శించి వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించడం జరిగిందని,విద్యార్థులుకొన్ని సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చారని,వాటిని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు మంగకిరణ్,రాజపేట మండల అధ్యక్షుడు బల్ల మహేష్,రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్, కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్,ఎన్ఎస్ఐ మండల అధ్యక్షుడు శ్రీను,రవీందర్ నాయక్, గణేష్, కిరణ్, లక్ష్మన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం

**- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు: మందుల సత్యం**



మునుగోడు ఆగష్టు 19 (నిజం న్యూస్):1 మునుగోడు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మారగోని అంజయ్య, పోలగోని సత్యం, జాల నాగరాజు, పగిళ్ల సత్యం తో కలిసి మండల కేంద్రంలో మీడియాతో ఆయన మాట్లాడారు. జరిగిన బిఆర్ఎస్ సమావేశం లో మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి పెంపుడు కుక్కలరా నోరు అదుపులో పెట్టుకోండి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మీద ఏవేవో అవాకులు చివాకులు పేలుతున్నారు ఖబర్దార్ బిడ్డలారా మీకు చెబుతున్న కూసుకుంట్ల మీద మాట్లాడే అర్హత మీకు లేదు ఖబర్దార్ కుక్కల్లారా రాజగోపాల్ రెడ్డి మాయమాటలకు మోసపోయి గోసపడుతున్నారు మునుగోడు ప్రజలుఅసలు నీది మునుగోడు గడ్డ కాదుమా నుండి వెళ్ళిపో దొంగ హామీలు ఇచ్చిన వ్యక్తివి నువ్వు దద్దమ్మవు నువ్వు 20 నెలల నుండి ఉన్నావు ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టినవామంత్రి మంత్రి అని చివరికి కంత్రి అయ్యావు. చంచల్ లారా తస్మాత్ జాగ్రత్త వంకర వంకర మాట్లాడుతున్నారు మిమ్మల్ని సక్కగా చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయి ఈసారి నువ్వు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మరు మునుగోడు ప్రజలకు అర్థమైంది. ఈసారి మూట ముల్లలు చదువుకుంటావు ప్రభాకర్ రెడ్డి పై అన్చిత వ్యాఖ్యలు చేస్తే నిన్ను నగరికల్లు గడ్డకు తరలిస్తాం జాగ్రత్త హామీలను గాలికి వదిలేసి మంత్రి పదవి అంటూ కాలక్షేపం చేస్తూ తిరుగుతున్నావు ఆనాడు అధికారం లేదన్నావు ఈనాడు అధికారంలో ఉండి కూడా మాకు నిధులు లేవు అని మొరపెట్టుకున్నావ్ ఇలాంటి అబద్ధపు మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోం అని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీనివాస్ రెడ్డి, ఎడవల్లి సురేష్ కుమార్, ఈద శరత్ బాబు, మదనబోయిన పరమేష్, డొాటీ కరుణాకర్, ఎల్లంకి యాదగిరి, మల్లేశం, దుబ్బ రాజశేఖర్, సాధు, రాము, బండారి శ్రీనివాస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు...

# డాక్టరేట్ సాధించిన మల్కాపురం జెడ్పి ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ భావన





చౌటుప్పల్,ఆగస్టు19 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అనలూరి భావన డాక్టరేట్ సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ వి. నారాయణ,ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ ల చేతులమీదుగా ఆమె డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. భావన హైదరాబాదులోని ప్రభుత్వ కళాశాలలో బీపీఈడి,ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంపీఈడీ పూర్తిచేసి 2000 సంవత్సరంలో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగంలో చేరారు. తన ఉద్యోగ జీవితంలో ఇప్పటివరకు 50 మంది హై స్కూలు విద్యార్థులను జాతీయస్థాయి,మరో 100 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. తాను సైతం జాతీయస్థాయి క్రీడా పోటీల్లో,జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించారు. దండు మల్కాపురం జెడ్పి ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తూనే "విద్యార్థులపై ఆటలు ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తాయి"అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్ లక్ష్మీకాంత్ రాథోడ్ మార్గదర్శకత్వంలో పరిశోధన పత్రం సమర్పించి డాక్టరేట్ సాధించారు. ఈమె గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ క్రీడాకారిణిగా పురస్కారాన్ని అందుకున్నారు. పీ హెచ్ డి సాధించినందుకు సంతోషంగా ఉందని భావన తెలిపారు. తాను చిన్నతనం నుంచి క్రీడల్లో ఆసక్తి చూపించేదాన్నని,వేల మంది విద్యార్థులకు క్రీడల్లో శిక్షణను ఇచ్చానని భావన తెలిపారు. విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. తన భర్త నారాయణ సహకారం, ప్రోత్సాహంతో తాను మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

# లబ్ధిదారులందరూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి.



తుర్కపల్లి ,ఆగస్టు 19(నిజం చెపుతాం ) : లబ్ధిదారులందరూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని హౌసింగ్ పీడీ విజయ్ సింగ్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 141 మంది లబ్ధిదారులకు 90 మంది ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించినట్లు తెలిపారు. మిగతా 51 మంది లబ్ధిదారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. లబ్ధిదారులందరూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ శ్రీరాములు, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, వాసాలమర్రి పంచాయతీ కార్యదర్శి ఒగ్గు మధు, పంచాయతీ కార్యదర్శులు మహేందర్, బాలరాజు, కొండయ్య, జ్యోతి, పద్మజా, అల్తాఫ్, కరోబార్ పలుగుల ప్రశాంతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గంధమల్ల చెరువుకు పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్.



తుర్కపల్లి, ఆగష్టు 19(నిజం చెపుతాం) :తుర్కపల్లి మండలం గంధమల్ల చెరువు కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ మధ్య కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండి మత్తడిలు దుకుతున్నాయి. తుర్కపల్లి మండలంలో అతి పెద్ద చెరువు గంధమల్ల కూడా అలుగు పరుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు గంగమ్మకు,చీర,కుంకుమ, పసుపు సమర్పించి, హారతులిచ్చి, కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని వర్షం లేని సమయంలో నగముల చెరువును నింపడం దానితోపాటు మిగతా చెరువులను నింపడం జరిగిందని ఇప్పుడు వరణ దేవుడు కరుణించి వర్షం సమృద్ధిగా పడి చెరువులన్నీ నిండి అలుగు పారడం జరుగుతుందని ఈ సందర్భంగా రైతులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మదర్ డైరీ చేర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చేర్మన్ అయినాలా చైతన్య మహేందర్ రెడ్డి,తాషిల్దార్ దేశ్య నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఓబీసీ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పుల అయిలయ్య, మాజి ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్,బోత్త రాములు,రామగోని వెంకటేష్ గౌడ్,జీనుకాల ఎల్లేష్, అశోక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం




ఇల్లంతకుంట ఆగస్టు 19(నిజం చెపుతాం). ఇల్లంతకుంట మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఫోటోగ్రఫి కేక్ కట్ చేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గూడ బాబు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు జీవన వృత్తి కల్పించాలి ఈ కార్యక్రమంలో గుర్రాల మోహన్, మఠం తిరుపతి, పిట్టల యాదగిరి,ఎంఠ్ర రాజు, మ్యాక శ్రీధర్, సార్గు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు సకాలంలో యూరియా ను అందించని ప్రభుత్వాలు, విపత్తుగా పరిగణించి పంట నష్టం పరిహారమివ్వాలి

**- ఒకప్పటి చెప్పుల వరుస మళ్ళీ ఈ ప్రభుత్వంలోనే అగుపడటం ప్రభుత్వాల అసమర్థ పాలనే.**



ఇల్లంతకుంట ఆగస్టు 19(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోవిలేకరుల సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు అమర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు యూరియాను అందించడం విఫలయ్యాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం వెంటనే బాధ్యత తీసుకుని పంట నష్టం క్రింద పరిహారమివ్వాలని కోరారు. లేనిచో యూరియా విషయంలో పరిస్థితులను ప్రభుత్వం రైతులకు వివరించాలన్నారు. రైతులకు దిగుబడి పంట యాజమాన్యం పైనే ఆధారపడి ఉంటుందని,యాజమాన్యం సమయం తప్పితే రైతుకు నష్టాలు వస్తాయని గుర్తు చేశారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని కోరారు.

# టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వ, ప్రైవేటు వస్త్రాలకు కార్మికుల కూలి పెంచాలి....

**- కూలి పెంపు కోసం సమ్మెబాట పట్టిన టెక్స్టైల్ పార్క్ కార్మికులు:**

**- కార్మికుల సమ్మెతో టెక్స్టైల్ పార్క్ లో మూతపడ్డ పరిశ్రమలు:**

**- కూలి పెంచే వరకు సమ్మె కొనసాగిస్తామన్న కార్మికులు:**

**- టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వ, ప్రైవేటు వస్త్రాలకు కార్మికుల కూలి పెంచాలి:**

**- సిఐటియు పవర్లుమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ డిమాండ్:**




తంగళ్ళపల్లి, ఆగస్టు 19, (నిజం చెపుతాం)టెక్స్ టైల్ పార్క్ లో ప్రభుత్వ ఆర్డర్ వస్త్రాలకు రోజుకు 1000 రూపాయల వేతనం వచ్చే విధంగా కూలి పెంచాలని అదే విధంగా ఒప్పంద గడువు ముగిసిన ప్రైవేటు వస్త్రానికి యజమానులు వెంటనే చర్చలు జరిపి కార్మికుల కూలి పెంచాలనే డిమాండ్లతో టెక్స్టైల్ పార్కు కార్మికులు మంగళవారం నుంచి పనులు బంద్ పెట్టి సమ్మె చేపట్టడం జరిగింది, తంగళ్ళపల్లి మండలంలోని టెక్స్టైల్ పార్కులో పవర్లూమ్ కార్మికుల సమావేశం యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వ, ప్రైవేటు వస్త్రాలకు సంబంధించి యజమానులు కూలి పెంచే వరకు కార్మికులు ఎవరు పనులకు వెళ్లకూడదని అందరి ఆమోదంతో నిర్ణయించుకుని తీర్మానం చేయడం జరిగింది. అనంతరం పార్క్ క్యాంటీన్ వద్ద నుండి గేట్ వరకు కార్మికులు ర్యాలీగా వెళ్లి గేటు ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పవర్లుమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ మాట్లాడుతూ కార్మికుల ఉపాధి, మెరుగైన వేతనాల కొరకు ప్రభుత్వం టెక్స్టైల్ పార్క్ కు ఇచ్చిన ప్రభుత్వ ఆర్డర్లకు సంబంధించి యజమానులు కార్మికుల కష్టానికి తగిన కూలి చెల్లించకుండా కార్మికులకు నష్టం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు ప్రభుత్వ వస్త్రాలకు సంబంధించి కార్మికులకు రోజుకు కనీసం 1000 /- రూపాయల వేతనం వచ్చే విధంగా కూలి పెంచాలని అదే విధంగా ఒప్పంద గడువు ముగిసిన ప్రైవేటు వస్త్రానికి కూడా 10 పిక్కులకు 50 పైసలు కూలి పెంచాలని గత 5 రోజుల క్రితం యజమానుల సంఘానికి నోటీసు ఇవ్వడం జరిగిందని ఇప్పటివరకు వారు ఎలాంటి చర్చలు జరపకుండా కార్మికుల కూలీ పెంపు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈరోజు నుండి కార్మికులందరూ స్వచ్ఛందంగా పనులు బంద్ చేసి సమ్మెలోకి వెళ్లడం జరిగిందని ఇప్పటికైనా యజమానులు ముందుకు వచ్చి కార్మికులకు కష్టానికి తగిన వేతనాలు వచ్చే విధంగా కూలీ పెంచాలని అన్నారు సంబంధిత అధికారులు కూడా యజమానులు కూలి పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే రెండు రోజుల్లోపు సమస్య పరిష్కారం చేయకుంటే సమ్మె పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సదానందం, సంపత్, శ్రీనివాసు, కిషన్, శ్రీకాంత్, ఆంజనేయులు, రామచంద్రం, వేణు, వెంకటేశం, అంబదాస్, రమేష్, రాజు, మహేష్, జనార్ధన్, రంగయ్య, శ్రీనివాస్, అశోక్, రామచంద్రం, వరప్రసాద్, గణేష్, మనోహర్, రాజశేఖర్, అనిల్, ప్రశాంత్, రాకేష్, రాజేష్, మోహన్ పెద్ద ఎత్తున టెక్స్టైల్ పార్క్ కార్మికులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే చలో డిల్లీ చేపడుదాం

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ:**



తంగళ్లపల్లి, ఆగస్టు 19, (నిజం చెపుతాంరైతుల పక్షాన ఛలో డిల్లీ చేపట్టి కేంద్రాన్నీ నిలదీసే కార్యక్రమంలో బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు కలిసి రావాలని పిలుపు:రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ కర్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు, కేంద్ర ప్రభుత్వ అసమర్థత వల్లనే రాష్ట్రంలో యూరియా కొరత, రాష్ట్రంలో యూరియా కొరత అంటూ రైతులను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలు బిఆర్ఎస్ లీడర్లు చేస్తున్నారని అన్నారురాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో కొరత సృష్టిస్తూ రాష్ట్ర రైతాంగంపై వివక్ష చూపుతున్నారని, రాష్ట్రానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సింది ఉండగా, వచ్చింది కేవలం 5లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని,రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉంటే బీజేపీ, బిఆర్ఎస్ నేతల కండ్లు మండుతున్నాయని కేంద్రాన్ని నిలదీసి రైతులకు అండగా ఉండాల్సినా బిఆర్ఎస్ నేతలు బీజేపీకి మద్దతు పలికి కుట్రలు చేయడం సిగ్గుచేటని, రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే చలో డిల్లీ పెట్టుకొని కేంద్ర పెద్దలను నాయకులను నిలదిద్దాం అని అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు బీజేపీ అసమర్థ నాయకత్వమే కారణంరైతులు ఇబ్బందులు పడుతుంటే ఇక్కడి బీజేపీ బడా నాయకులు స్పందించక పోవడం శోచనీయమని గత ఖరీఫ్ సీజన్ లో సిరిసిల్ల జిల్లాకు 1̇1800 మెట్రిక్ టన్నుల యూరియా వస్తె. ఇప్పుడు 13.200 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, గతంతో పోలిస్తే యూరియా ఎక్కువ వచ్చిందనే విషయాన్ని రైతులు గమనించాలి,యూరియా పక్కదారి పట్టకుండా అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి యూరియా పంపిణీ చేస్తుందని, భవిష్యత్తులో యూరియా పంపిణీ టోకెన్ ద్వారా ఇచ్చే విదంగా సరఫరా ప్రభుత్వం ఆలోచన చేస్తుందిప్రతిపక్ష నాయకుల మోసపూరిత మాటలు నమ్మి రైతులు ఆగం కావద్దని తెలిపారు. పాత్రికేయ సమావేశంలో ప్రవీణ్ తో పాటు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నేరల్ల నర్సింగం గౌడ్, నాయకులు లింగాల భూపతి, మార్కెట్ డైరెక్టర్ లు తిరుపతి రెడ్డి, ఆరేపల్లి బాలు, పొన్నాల పరుశురాం ,నాయకులు బాలసాని శ్రీనివాస్, మల్లేశం యాదవ్, లక్ష్మీరాజాం,వేల్పుల సాయిప్రసాద్, ఎడ్ల తిరుపతి, గుగ్గిళ్ళ భరత్ గౌడ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యను బ్యాటుతో కొట్టె భర్త



చందుర్తి ఆగస్టు 19(నిజం న్యూస్): భార్యను క్రికెట్ బ్యాట్ తో తలపై కొట్టి గాయపరిచిన ఘటన చందుర్తి మండలం రామారావు పల్లె గ్రామంలో మంగళవారం రోజున జరిగింది. వివరాల్లోకి వెళితే చందుర్తి మండలం రామారావు పల్లె గ్రామానికి చెందిన సల్ల సంపత్ కుమార్ తన భార్య అయిన సల్ల లహరి ని క్రికెట్ బ్యాట్ తో తలపై కొట్టడంతో ఆమె తల పై తీవ్ర గాయం కావడంతో చుట్టుపక్కల వాళ్ళు 108 కు సమాచారం ఇవ్వగా వెంటనే అక్కడికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది ఈ యం టి గణేష్ నాయక్, పైలట్ తోట నరేందర్ ఆమెను చికిత్స నిమిత్తము వేములవాడ లోని ప్రైవేట్ ఆసుపత్రికి అంబులెన్స్ లో తీసుకెళ్లారు. గ్రామస్తుల కథనం ప్రకారం లహరి ఆ శుభ కార్యానికి పుట్టింటికి వెళ్తానని అడగడంతో వద్దంటూ భర్త సంపత్ కుమార్ అనడంతో ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగి గొడవకు దారితీసిందని దానితో కోపంగా పక్కన ఉన్న బ్యాటుతో లోహరిని తన భర్త సంపత్ కొట్టాడని తెలిపారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.




గూడూరు ప్రతినిధి ఆగస్టు 19 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ వారు ప్రపంచ 186వ ఫోటోగ్రఫీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉషా ఫోటో స్టూడియో వద్ద ఏర్పాటు చేసి జెండాను చెన్నబోయిన లక్ష్మణ్ ఆవిష్కరించారు. సమావేశంలో అధ్యక్షులు చెన్నబోయిన లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రపంచంలో సజీవంగా గాని నిర్జీవంగా గాని ఉన్న ప్రదేశాన్ని సాక్ష్యంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురెని ప్రపంచానికి అంకితం ఇచ్చిన మహోన్నత కర్తని ఆయనను గుర్తు చేసుకున్నారు. ఫోటోగ్రఫీ ఫోటోలు తీయడంలో కలలహంగులతో నైపుణ్యంతో ముందుకు సాగుతున్నదని కొనియాడుతూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ప్రధాన కార్యదర్శి అజ్మీర వెంకట్ కోశాధికారి ముదురుకోళ్ల ప్రభాకర్ మండల గౌరవఅధ్యక్షులు బూరగాని శ్రీరామ్ గౌరవ సలహాదారు. బోడ లాల్ సింగ్,మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు. పాల్వాయి సాయి సీనియర్ ఫోటోగ్రాఫర్ బాలచందర్,శ్రీధర్ శర్మ. శరత్. యశ్వంత్. ప్రభాకర్. చంద్రశేఖర్. వెంకటేష్. సురేష్. కిరణ్. వెంకటేష్. విజయ్. మహేష్. రాజేష్. పాషా ఉన్నారు.

# గణేశ్ ఉత్సవాలపై ముందస్తు చర్యలు, డీజే యజమానులకు కౌన్సెలింగ్..

**- చందుర్తి తాసిల్దార్ ఎదుట బైండోవర్, మంచి ప్రవర్తనకు హామీ ఇచ్చిన డీజే యజమానులు..**




చందుర్తి ఆగస్టు 19(నిజం న్యూస్):రాబోయే గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, భక్తి భావంతో జరపాలని చందుర్తి పోలీసులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై జె. రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని డీజే యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. గణేశ్ పండుగ సందర్భంగా అధిక శబ్దం చేయరాదు, రాత్రి వేళల్లో డీజేలు వినిపించరాదు, ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని సూచించారు. అనంతరం డీజే యజమానులను తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసి, మంచి ప్రవర్తనకు హామీ తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..గణేశ్ ఉత్సవాలను శాంతి భద్రతలతో, సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలి. ఎవరు నియమాలను ఉల్లంఘించినా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు. ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరుతున్నాం అన్నారు. అలాగే ఎస్సై జె. రమేష్ మాట్లాడుతూ.డీజే యజమానులు కౌన్సెలింగ్లో ఇచ్చిన హామీని తప్పక పాటించాలి. గణేశ్ పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత అవసరం అని పేర్కొన్నారు. ఈ కౌన్సిలింగ్ లోశివ ఇల్లంతకుంట, నర్సింగాపూర్ దర్శనాల సంతోష్ ఆసిరెడ్డిపల్లి, కైరా శశి కుమార్ చందుర్తి, నీయగిరి సందీప్ నర్సింగాపూర్, ఎండి ఇబ్రహీం సనుగుల, నేతి రాకేష్ ఆసిరెడ్డిపల్లి, నీరెటి రోహిత్ మూడపల్లి, తక్కల నిఖిల్ జోగాపూర్ లు పాల్గొన్నారు..

# తొర్రూరు పట్టణ కేంద్రంలో ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శ ఆర్థిక సహాయం

**- టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



తొర్రూరు టౌన్ ఆగస్టు 19(నిజం చెప్పుతాం)తొర్రురు పట్టణంలోని 16వ వార్డులో గుర్రాల మధుకర్ రెడ్డి కుమారుడు సాయి నవనిత్ రెడ్డి ఇటీవల మరణించగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి . అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడసానుభూతి ని తెలిపారు.అనంతరం: తొర్రురు పట్టణంలోని 2 వ వార్డులో సీతమ్మ ఇటీవల మరణించగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయం అందజేసిన ఝాన్సి రాజేందర్ రెడ్డి వెంట.పట్టణ అధ్యక్షులు, పట్టణ సీనియర్ నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

# ఫోటో గ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



తొర్రూరు టౌన్ ఆగస్టు 19(నిజం చెప్పుతాం) చరిత్రలో నిలిచిపోయే ఫోటోలను సమాజానికి అందిస్తున్న ఫోటోగ్రాఫర్ల ను ప్రభుత్వం ఆదుకోవాలని తొర్రూరు లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షుడు సూర్నం రామ నర్సయ్య, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్. నాగవాణి, క్లబ్ ఆఫ్ సేవా తరుణి జోన్ చైర్ పర్సన్ వజినపల్లి దీప అన్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు,లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల ఫోటోగ్రాఫర్లను శాలువులతో ఘనంగా సత్కరించారు. మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అసోసియేషన్ జెండాను మండల అధ్యక్షులు మెరుగు కరుణాకర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల పదాల్లో చెప్పలేని విషయాన్ని ఒక చిత్రంతో చెప్పవచ్చని, చిత్రానిది విశ్వభాష అని పేర్కొన్నారు. పాత గుర్తులను నెమరు వేసుకునే అవకాశం ఫోటోలకే సొంతమని తెలిపారు. ఆర్థికంగా చితికిన ఫోటో, వీడియో గ్రాఫర్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఫోటోగ్రఫీ సేవలు మరువలేనివని సమాజంలో జరిగే అన్ని రకాల కార్యక్రమాలను బంధించి చాలామంది జీవితాల్లో మరిచిపోలేని జ్ఞాపకాలను అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర చారి, కార్యదర్శి రవికుమార్, కోశాధికారి సాయి, సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చిదిరాల నవీన్, క్లబ్ కార్యదర్శి ముడుపు రవీందర్ రెడ్డి, కోశాధికారి వజనాపల్లి శ్రీనివాస్, ఫాస్ట్ ప్రెసిడెంట్ మాదారపు గోపాల్, జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, సేవా తరుణి కార్యదర్శి లయన్ కూన పద్మావతి, లయన్ కుమార్ రెడ్డి లయన్ విజయ, లయన్ విమల, లయన్ వరలక్ష్మి, లయన్స్ ప్రతినిధులు, ఫోటోగ్రఫీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్, బి.శ్రీనివాస్ గౌడ్:**




ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 19, లి(నిజం చెపుతాం:ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని డి.జే యజమానులతో సి.ఐ, యస్ ఐ రాహుల్ రెడ్డి సమావేశం నిర్వహించి డి.జే యజమానులు పోలీస్ వారి సూచనలు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహించినట్లు అయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సి.ఐ గారు, మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించిన,యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ, శోభయత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో పాటుగా నిర్వహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని,అధిక శబ్దాలు చేసే డి.జే ల వలన చిన్న పిల్లలు, విద్యార్థుల చదువుకు,వృద్ధులు ఆరోగ్యనికి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఎల్లారెడ్డిపేట మండల పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో డి.జే లకు అనుమతి లేదు అని స్పష్టం చేశారు.

# సానుకూలంగా స్పందించిన మిడ్క్యాప్, స్మాల్క్యాప్ సూచీలు

జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై పెరుగుతున్న అంచనాలు, ఇటీవల భారత్ క్రెడిట్ రేటింగ్ను అప్గ్రేడ్ చేయడం వంటి అంశాలు మార్కెట్ సెంటిమెంట్ను బలపరిచాయని జియోజిత్ ఇన్వెస్ట్మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం కూడా మార్కెట్కు కలిసొచ్చిందని ఆయన విశ్లేషించారు. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ ఆటో, ఎఫ్ఎంసీజీ సూచీలు ఒక శాతానికి పైగా లాభపడ్డాయి. ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో కూడా కొనుగోళ్ల మద్దతు కనిపించింది. సెన్సెక్స్-30 షేర్లలో టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ బ్యాంక్, మారుతీ, ఐటీసీ అత్యధికంగా లాభపడిన వాటిలో ఉన్నాయి. మరోవైపు, బజాజ్ ఫిన్సర్వ్, పవర్ గ్రిడ్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. బ్రాడర్ మార్కెట్లలోనూ మిడ్క్యాప్, స్మాల్క్యాప్ సూచీలు కూడా లాభపడ్డాయి.

# చౌటుప్పల్ పరిసర ప్రాంతంలోని కంపెనీలలో సబ్సిడీ యూరియా అక్రమ నిల్వల ఆరా?





**- జాయింట్ యాక్షన్ టీం కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ**

చౌటుప్పల్,ఆగస్టు19 (నిజం చెపుతాం): చౌటుప్పల మండల పరిధిలో గల పరిశ్రమలలో సబ్సిడీ యూరియాను ఇతర పరిశ్రమలను తరలించే చర్యలు అరికట్టడానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జెయింట్ యాక్షన్ టీం కమిటీ వ్యవసాయ శాఖ,పోలీస్ శాఖ,మరియు పరిశ్రమల విభాగం చౌటుప్పల్ మండల పరిధిలోగల పరిశ్రమలను మంగళవారం తనిఖీ చేశారు.ఇందులో భాగంగా మండల పరిధిలోని మా అగ్రిసైన్స్,భారత్ పెస్ట్ కేమ్,యెస్ అగ్రికేర్ మరియు ఆరెగూడెంలోని పటిదార్ ఇండస్ట్రీస్ పురుగు మందులు,ఎరువుల తయారీ పరిశ్రమలలో తనిఖీ నిర్వహించారు.పరిశ్రమలలో యూరియా నిల్వలను ఎక్కడైనా నిల్వ చేశారా అని తనిఖీ చేశారు.ముఖ్యంగా సబ్సిడీ యూరియాను పరిశ్రమలు నిల్వ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకొని,కంపెనీల లైసెన్సులను రద్దు చేస్తామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు కంపెనీల యాజమాన్యానికి తెలియజేశారు.రైతులకు సంబంధించిన సబ్సిడీ యూరియా అవసరాల మేరకు అందుబాటులో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జయింట్ యాక్షన్ టీం కమిటీ ఎస్సై బి.అజయ్ భార్గవ్,మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు,జిల్లా వ్యవసాయ శాఖ టెక్నికల్ అధికారి రాజేష్ చైతన్య, పరిశ్రమల విభాగం సీనియర్ అసిస్టెంట్ చంద్రకాంత్ మరియు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ పండు చెక్కు అందజేత

మునుగోడు ఆగష్టు 19 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, మాజీ కో ఆప్షన్ రఫీక్, మాజీ కోఆప్షన్ ఎండి అన్వర్, యువజన నాయకులు పాల్వాయి జితేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, పంతంగి స్వామి, యాదయ్య, హేమంత్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు...





# పోచమ్మ బోనాలు అనేది తెలంగాణాలో జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ

జడ్చర్ల ఆగస్టు 19, (నిజం చెపుతాం) గ్రామదేవత అయిన పోచమ్మ తల్లికి భక్తితో సమర్పించే ఒక నైవేద్యం. ఈ పండుగలో, మహిళలు తమ ఇళ్లలో ప్రత్యేకంగా వండిన నైవేద్యాన్ని (బోనం) కుండలో పెట్టుకుని, వాటిని తలపై పెట్టుకుని ఊరేగింపుగా దేవాలయానికి తీసుకెళ్లి, అమ్మవారికి సమర్పిస్తారు. పోచమ్మ బోనాల గురించి మరిన్ని విశేషాలుబోనం అంటే తెలుగులో భోజనం అని అర్థం. ఇది అమ్మవారికి నైవేద్యంగా సమర్పించే ఆహారం.బోనం అనేది బియ్యం, పాలు, బెల్లం వంటి వాటితో వండుతారు. దీనిని మట్టి లేదా ఇత్తడి కుండలో వండుతారు, మరియు వేప ఆకులు, పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా దేవాలయానికి వెళతారు, అక్కడ అమ్మవారికి సమర్పిస్తారు. ఈ పండుగ గ్రామదేవత పోచమ్మ తల్లిని పూజించి, తమ గ్రామాలని చల్లగా చూడమని వేడుకునే ఒక సాంప్రదాయ పండుగ. జరుపుకునే ప్రదేశాలు:తెలంగాణాలోని చాలా గ్రామాలలో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు,





# యూరియా బ్లాక్ చేసి,కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు






**-యూరియాకు బదులు నానో యూరియాను వాడండి.**

**- మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు.**

బయ్యారం:ఆగస్టు.19.(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానుసారంబయ్యారం మండలంలోని ఎరువులు,పురుగు మందులు షాపు యాజమానులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి ఏడిఏ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల తహశీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో యూరియా అమ్మకాలు,కొనుట,ఇతర విషయంలో ఎరువులు షాపుల యాజమాన్యం యూరియా అధిక ధరకు విక్రయించిన వారిపై తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.ఎరువులు,పురుగు మందుల షాపు యాజమానులు,సోసైటీ కీ సంబందించిన వాళ్ళు ప్రతి రోజు తప్పనిసరిగా షాపులోని స్టాక్ కు సంబంధిత క్లోసింగ్ బ్యాలెన్స్, ముగింపు నిల్వ వివరాలు పంపించాలని,యూరియా అమ్మకాలు చేసిన విషయంలో రైతులతో జాగ్రత్తగా వ్యవహరించాలి.ఒకే రైతుకు ఎక్కువ మొత్తంలో యూరియా అమ్మకూడదు.నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా వాడకంలో మెలకువలు పాటించాలి.యూరియా అమ్మకంలో తప్పని సరిగా బయోమెట్రిక్ పద్ధతిలోనే జరగాలని,మండల రైతులకు మాత్రమే అమ్మకాలు జరపాలి.యూరియా స్టాక్ (నిల్వలు) ఉన్న ప్రతి యాజమాని అమ్మకాలు జరపాలి,అధిక ధరలకు యూరియా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ రవి కుమార్,ఫెర్టిలైజర్ సంఘ అధ్యక్షులు సూరం సుధాకర్ రెడ్డి,మండల ఎరువులు,పురుగుమందులు షాపుల యజమానులు, సొసైటీ సిఈఓ,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

రాజపేట, ఆగస్టు19 (నిజంచెపుతాం) రాజపేట మండల కేంద్రానికి చెందిన వరిమడ్ల అంజయ్య కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయిన రూ.60 వేల చెక్కును కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్ బాధితుడికి అందజేశాడు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కేదారి గౌడ్, టౌన్ అధ్యక్షుడు ఐరేని నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాల మీద అవగాహన కలిగిఉండాలి

**- జిల్లా ఉపాధి అధికారి కే శ్రీ రామ్..!**

భద్రాచలం ఆగస్టు 19(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రికొత్తగూడెం జిల్లా:పాల్వంచ,ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి వివిధ రకాల పథకాల పైన మేరా యువభారత్ అకౌంటెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కే భానుచందర్ మరియు కళాశాల కామర్స్ మరియు కెరియర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో వర్క్ షాపును నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పమ పోలారపు పద్మ మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా అందించేటువంటి ఫ్లాగ్ షిప్ స్కీముల పైన ముఖ్యంగా ముద్ర లోన్లు,విశ్వకర్మ పథకము, డిజిటల్ ఇండియా, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ ఇటువంటి ముఖ్యమైన పథకాల మీద అందరూ అవగాహన కలిగి ఉండాలని తద్వారా డిగ్రీ అయిపోయిన తర్వాత మీరు స్వయం ఉపాధిని పొందడంతో పాటు నలుగురికి ఉపాధి అవకాశాలను కల్పించవచ్చని, విద్యార్థులు అందరూ వీటి పైన అవగాహన పెంచుకొని తమ తమ గ్రామాలలో ఈ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆమె తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి జిల్లా ఉపాధి అధికారి కే శ్రీరామ్ మాట్లాడుతూ. డిగ్రీ మూడో సంవత్సరం విద్యార్థులందరూ కేంద్ర ప్రభుత్వము అందిస్తున్నటువంటి వివిధ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా విద్యార్థులందరూ స్కిల్ కోర్సులను సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకుని ఇంగ్లీషులో మంచి ప్రావీణ్యం పొందిన తర్వాత మంచి మంచి కార్పొరేట్ సంస్థలలో లక్షల రూపాయల ప్యాకేజీతో జాబ్లో జాయిన్ అవ్వచ్చు అని ప్రతి నెల డిస్ట్రిక్ట్ లో జరుగుతున్నటువంటి జాబ్ మేళాకు అందరూ అటెండ్ అయ్యి వివిధ సంస్థలలో ఉన్నటువంటి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరొక ముఖ్యఅతిథి లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి మాట్లాడుతూ..



బ్యాంకులు స్వయం ఉపాధి పొందడానికి ఇచ్చేటువంటి ముద్ర లోన్స్ విశ్వకర్మ లోన్స్ ను అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని దీనికి ఎటువంటి సెక్యూరిటీ అవసరంలేని లోన్లు అని వివిధ బ్యాంకులు ఎటువంటి సెక్యూరిటీ లేకుండా లోన్లు సులువుగా పొందవచ్చు అని అదేవిధంగా లోన్లు తీసుకునేవాళ్లు డైరెక్ట్ గా బ్యాంకు ద్వారానే తీసుకోవాలని మధ్యవర్తులని నమ్మొద్దు అని మోసం చేసే అవకాశాలు ఉంటాయని ఆన్లైన్ మోసాల గురించి కూడా ఆయన వివరించడం జరిగింది. ఈ పథకాలను వివరించడానికి కామర్స్ డిపార్ట్మెంట్ పారెల్లి శ్రీనివాస్ మరియు కంప్యూటర్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి కోటగిరి రాంబాబు లు స్లైడ్ షో ద్వారా ఈ పథకాల గురించి సవివరంగా తెలియజేయడం జరిగింది.అనంతరం ముఖ్య అతిథులకు సన్మానం చేయడం ద్వారా కార్యక్రమం ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సూపరింటెండెంట్ విజయ ప్రసాద్ డాక్టర్ టి అరుణకుమారి డాక్టర్ శెట్టి స్వరూప రాణి డాక్టర్ కొండలరావు విమల దీపిక హారిక సౌమ్య ధర్మారావు ఈ శ్రీను బి రమేష్ హరికృష్ణ పవన్ భాను పర్వీన్ తేజస్విని మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# అధికారుల ఆదేశాలు పాటించేదెవరు

**- కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు**
**- స్థానికంగా ఉండని ఉద్యోగులు**
**- సుదూర ప్రాంతాల నుండి రాకపోకలు**
**- ఏజెన్సీ ఎలవెన్స్ పేరిట ప్రభుత్వ ఖజానాకు గండి**

చర్ల.ఆగస్టు 19(నిజం చెపుతాంభారీ వర్షాల నేపథ్యంలో అధికారులందరూ స్థానికంగా ఉంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సాక్షాత్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు... అయినప్పటికీ కలెక్టర్ ఆదేశాలు ఎవరు పట్టించుకోలేదని చెప్పాలి! ఇక్కడ పని చేసే ఉద్యోగులు ప్రతిరోజూ వందలాది కిలోమీటర్ల నుండి రాకపోకలు సాగిస్తున్నారు.అంతేకాకుండా ఎక్కడో పట్టణ ప్రాంతాల్లో ఉంటూ ఏజెన్సీ ఎలవెన్స్ ల పేరిట ప్రభుత్వ ఖజానాకు గండి పెడుతున్నారు.కనీసం వర్ష కాలమైనా అధికారులందరూ స్థానికంగా ఉండాలని ఇక్కడ అధికారులు చెపుతున్నప్పటికి ఎవరు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.ఇదిలా ఉంటే ఉన్నంత అధికారులు ఎన్ని సార్లు హెచ్చరించిన వారి తీరు మారడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.జిల్లా కలెక్టర్ మాటలు సైతం పెడచెవిన పెడుతున్నారంటేనే అర్థం చేసుకోవచ్చు అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో సాక్షాత్ కలెక్టర్ మాటలే పెడచెవిన పెడితే మరి ఇంకెవరి మాట వింటారనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.....

**ఏజెన్సీ పేరిట ప్రభుత్వ ఖజానా లూటీ...**

ఏజెన్సీలో పనిచేస్తున్నమంటూ కొంతమంది ఇక్కడ ఉండకుండానే సుదూర ప్రాంతాలను రాకపోకలు సాగిస్తున్నారు..అడిగేవారు లేకపోవడంతో ఏజెన్సీ ఎలవెన్స్ పేరిట కొందరు ఉద్యోగులు ప్రభుత్వ ఖజానా పెద్ద ఎత్తున లూటీ చేస్తున్నట్లు తెలుస్తోంది.వందలాది మంది ఉద్యోగులు నెల నెల 10-12 వరకు ఎలవెన్స్ ల పేరిట దోచుకుంటున్నట్లు తెలుస్తోంది.అయితే ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

# ఉప్పల్ అభయాంజనేయ స్వామి ఆలయంలో ముగిసిన వార్షికోత్సవాలు





**- కన్నుల పండుగగా మూడు రోజులు విశేష పూజలు హెూమాలు**

**- ఆలయ కార్య నిర్వహణ అధికారి కడలివెంకన్న ఆలయ కమిటీ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 19 (నిజం చెపుతాం)ఉప్పల్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శివ పంచాయతన దేవతా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి ఆలయ అర్చకులు గంభీపురం రవీంద్ర శర్మ జోషి సంతోష్ కుమార్ శర్మ ఆలయ గుమస్తా పెద్ది గారిశ్రీకాంత్ ఆలయ కార్య నిర్వాహణాధికారి కడలి వెంకన్న ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా శనివారం గణపతి పూజ పుణ్యవచనము రక్షాబంధనము మాతృక యోగిని సర్వతోభద్ర మండల అవహేత తదుపరి తీర్థ ప్రసాద వినియోగము తదితర కార్యక్రమాలు నిర్వహించారు సాయంత్రం సాయంత్రము 5 గంటల నుండి అవాయిత దేవత హెూమములు తదుపరి తీర్థ ప్రసాద వినియోగం చేశారు ఆదివారము ఉదయం ఎనిమిది గంటలకు అవాహిత మండల పూజలు హెూమములు స్వామివారికి ప్రత్యేక అష్టోత్తర కలశ మహాస్థాపదం తీర్థప్రసాద వినియోగం నిర్వహించగలరు సోమవారం ఉదయం ఏడు గంటలకు నుండి స్వామివారికి మన్య సూక్త విధానముగా తమలపాకుల ఆహారము నిర్వహించారు వివిధ దేవత భక్తుల ఆహ్వానము పూర్ణాహుతి కలశ ఉద్వాసన మహా ఆశీర్వాదము ఆశీర్వచనము తీర్థప్రసాద వినియోగం చేశారు మధ్యాహ్నం ఒంటిగంటకు స్వామివారికి సేవలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు శివ పంచాయతన సుబ్రహ్మణ్య రాతి నిర్మాణ దాత సంతోష్ కుమార్ నంద మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మెక్కపల్లి అంజయ్య గుప్త అంజయ్య తుమ్మల దేవి రెడ్డి గుజ్జుల లక్ష్మారెడ్డి భూషణ్ రఘునాథరెడ్డి వర్కల మదన్ గౌడ్ ఎనగందుల అమరేశ్వరి ధనావత్ ధర్మాల నాయక్ రాఘవేంద్ర గరిక రాజేశ్వరి ఎడ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాంత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 20 (నిజం చెపుతాం) రామంతాపూర్ ఘటనలో మృతి చెందిన శ్రీకాంత్ రెడ్డి కుటుంబాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి ,ఆకారపు అరుణ్,కంది శ్రవణ్ రెడ్డి,లుకాస్,సందీప్,భాస్కర్ పరామర్శించారు. మంగళవారం రామంతాపూర్ శారదా నగర్ లోని శ్రీకాంత్ రెడ్డి తండ్రి అంజిరెడ్డి ని ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. అన్ని వేళలా నేను సైతం మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



# ఆర్థిక అక్షరాస్యతపై విద్యా వెలుగు: ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విశిష్ట కార్యక్రమం






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 20 (నిజం చెపుతాం) నేటి వేగంగా మారుతున్న ఆర్థిక ప్రపంచంలో, యువతకు ఆర్థిక అక్షరాస్యతను అందించడం అత్యవసరం. ఈ దృష్టితో, ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో 2025 ఆగస్టు 19న ఒక విశిష్ట ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆర్థిక నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా సాగింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా ధృవీకృత ఎస్ ఇ బి ఐ ఆర్థిక అక్షరాస్యత శిక్షకులు (స్మార్ట్ ట్రైనర్) ప్రముఖ ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు ఎం. శ్రీనివాస్ రెడ్డి హాజరై, తన అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ఆయన ప్రసంగంలో ముఖ్యాంశాలు– వ్యక్తిగత బడ్జెటింగ్ ప్రాథమికాంశాలు , పొదుపు మరియు ముందస్తు పెట్టుబడి ప్రాముఖ్యత , మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్, బీమా వంటి ఆర్థిక సాధనాల అవగాహన, ఆర్థిక మోసాల నివారణ ఎస్ ఈ బి ఐ పాత్ర పెట్టుబడిదారుల రక్షణ మార్కెట్ నియంత్రణ "ఆర్థిక ప్రణాళిక అందరికీ అవసరం." అని ఆయన స్పష్టంగా పేర్కొన్నది:ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, విద్యార్థుల ఆర్థిక భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సహ ఆచార్యులు సి. హెచ్. సత్యనారాయణ నిజ జీవిత కేస్ స్టడీస్ ద్వారా స్మార్ట్ ఫైనాన్షియల్ అలవాట్లను వివరించారు. భవిష్యత్తులో మరిన్ని జ్ఞాన–ఆధారిత కార్యక్రమాలను నిర్వహించేందుకు తన అంకితభావాన్ని పునరుద్ఘాటించారు. వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు ఎల్ అనూష ఎస్ సి బి ఐ విద్యా సామగ్రిని విద్యార్థులకు అందించారు. డిజిటల్ ఫైనాన్షియల్ సాధనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.ఎస్ యమునారాణి, ఎన్ఎస్ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయం లో సైన్స్ కళాశాలలో మొక్కల నాటిన వైస్ ఛాన్సలర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 19 (నిజం చెపుతాం): తెలంగాణ విద్యాలయంలో ప్రకృతిని పరిరక్షించాలి వైస్ ఛాన్సలర్ ఆచార్య టి యాదగిరి తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్ ఒకటి మరియు నాలుగు ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో వన మనోత్సవం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య టీ. యాదగిరి రావు హాజరై మానవాళి మనుగడకు చెట్లు పెంపకం అత్యంత ఆవశ్యకమని తెలిపారు.అడవి విస్తీర్ణం తగ్గటం వల్లన వాతావరణ ప్రతికూల సమస్యలు ఏర్పడి దుర్భిక్ష పరిస్థితులతో పాటు తీవ్ర అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పర్యావరణ రక్షణకు పాటు పడుతూ గ్రామ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించి ప్రకృతిని పరిరక్షించాలన్నారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య ఎం యాదగిరి మాట్లాడుతూ పర్యావరణను క్షీణత వలన ఓజోన్ పొర నాణ్యత క్షీణించి ప్రజలకు తీవ్రమైన అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొంటున్నారని దీని నివారించడానికి ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని సూచించారు.దీని కొరకు సామాజిక అడవులు పెంపకం,పట్టణ అటవీకరణతో పాటు అటవీ చట్టాలను కఠిన తరం చెయ్యాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ అరతి,కామర్స్ డీన్ ఆచార్య రాంబాబు,డైరెక్టర్ ( పి ఆర్ ఓ ) డాక్టర్ ఏ పున్నయ్య,యూజీసీ డైరెక్టర్.ఆచార్య ఆంజనేయులు,డా. నందిని,అతీక్ సుల్తాన్ ఘోరి,అడ్మిషన్స్ డైరెక్టర్ డా.వాసం చంద్రశేఖర్,డాక్టర్.మొహమ్మద్ అబ్దుల్ ఖవి,ప్రొఫెసర్ లావణ్య డా.ప్రసన్న రాణి ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్.స్వప్న.డాక్టర్.స్రవంతితోపాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు





# అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : కార్పొరేటర్ బన్నాల





## - అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 19 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్లోని ఎన్ జి ఆర్ ఐ జి ఈ క్యాపిటల్ వద్ద శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్ జి ఆర్ ఐ అభయాంజనేయ స్వామి ఆలయం ఎంతో ప్రఖ్యాతి గాంచిన ఆలయం అని ఇక్కడ కోరుకున్న కోరికలు అన్ని నెరవేరుతాయని ఆ అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కొనియాడారు.కార్యక్రమంలో ఆలయ ఈవో కె వెంకన్న , ఆలయ చైర్మన్ బిక్కుమల్ల అంజయ్య గుప్తా, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నాయకులు కోకుండా జగన్ రామాంజనేయులు, శ్యామ్, డోనర్ సంతోష్ కుమార్ నంద, వేణుగోపాల్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, అర్చకులు గంభీపురం రవీంద్ర శర్మ , సంతోష్,మాజీ చైర్మన్లు లక్ష్మీనారాయణ, నాగయ్య, అంజయ్య, వెంకట్ రెడ్డి, నరసింహ, మొదలగు వారు పాల్గొన్నారుం

# గణేష్ మండపాల నిర్వాహకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి..




ంఊర్కొండ ఆగస్టు 19 నిజం చెప్పుతాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించినందుకు పోలీస్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉర్కొండ ఎస్సై కృష్ణదేవరా ఒక ప్రకటన విడుదల చేస్తూ గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్‌ద్వారా https://police-portal.tspolice.gov.in/index.htm దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం రాష్ట్ర పోలీస్ అందుబాటులో ఉంచిన వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. వినాయక మండపాల కోసం అనుమతి పొందాలంటే తప్పనిసరిగా పైన ఆన్లైన్లో అప్లికేషన్ ద్వారా నమోదు చేసుకోవాలని. లేనిపక్షంలో అనుమతి లభించలేదని ఎస్సై స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకునేవారు అప్లికేషన్లు గల అన్ని వివరాలు పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను. అందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని. ఎలాంటి అవాంతునియ సంఘటన చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పహారా. పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజల సహకారంతో ఈ వేడుకలు విజయవంతంగా జరుపుకోవాలని కోరారు. పోలీసుల విజ్ఞప్తి కొరకు వినాయక మండపాల నిర్వాహకులు ముందుగానే అవసరమైన ఏర్పాట్లు చేసుకుని. భక్తులకు ఇబ్బంది కలగకుండా సహకరించాలని స్థానిక ప్రజలను సూచించారు.

# రామంతాపూర్ దుర్ఘటనపై స్వచ్ఛందంగా బంద్, భారీ ర్యాలీ






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 20 (నిజం చెపుతాం) బీఆర్ఎస్ మల్కాజగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి, ఉప్పల్ మాజీ బీజేపీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, బాధితుల కోసం 2 నిమిషాల మౌనం పాటించారు. బాధిత కుటుంబాలను పరామర్శించడం జరిగింది.ప్రజల స్వచ్ఛంద సహకారంతో రామంతాపూర్ బంద్ విజయవంతం చేయడం జరిగింది. ప్రతి కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం డిమాండ్ చేశారు.నిర్లక్ష్యం చేసిన విద్యుత్ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 19( నిజం చెపుతాం) దామరగిద్ద మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని మంగళ వారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. కేంద్రంలో ఏ ఏ ఎరువుల ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేసి ఇంత వరకు ఎన్ని బస్తాల యూరియా విక్రయించారని చూశారు. రోజు వారీగా ఎంత యూరియా విక్రయించారో రిజిస్టర్ లో తప్పనిసరిగా రాయాలని దుకాణ యజమానికి సూచించారు. గోదాంలో నిల్వ ఉంచిన 336 యూరియా బస్తాలను ఆమె పరిశీలించారు. పాస్ బుక్ లను చూసి రైతులకు యూరియా ఇవ్వాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.



యూరియా పక్క దారి పట్టకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ ను ఆమె ఆదేశించారు.

# యూనిఫామ్స్ తయారీ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 19 ( నిజం చెపుతాం) ఈరోజు కోయిలకొండ మండల కేంద్రంలో నాబార్డ్ వారి సహకారంతో మైక్రో ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఎం ఈ డి పి క్రింద కోయిలకొండ మండలంలోని ఔత్సాహిక మహిళలకు మగ పిల్లల యూనిఫామ్స్ కుట్టుట మరియు రెడీమేడ్ డ్రెస్సుల తయారి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం నారాయణ పేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో స్వయం వృత్తి పని చేసుకొని ఎదగాలని అలాగే ఆర్థికంగా ఎదగాలని కోరారు. ..



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 19 ( నిజం చెపుతాం) నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి . నీలి పద్మమ్మ అనే లబ్ధిదారురాలికి బేస్మెంట్ పూర్తయ్యాక 1 లక్ష రూపాయల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే గారు. జాజాపూర్ గ్రామంలో 14 ఇళ్లకు బేస్మెంట్ డబ్బులు విడుదల చేయబడ్డాయి అని తెలియజేశారు. మిగతా లబ్ధిదారులు కూడా త్వరగా నిర్మాణం పూర్తి చేసుకుంటే డబ్బులు వస్తాయని అన్నారు. అంతకుముందు జెడ్పీ ఉన్నత పాఠశాలలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శనను సందర్శించిన ఎమ్మెల్యే పర్ణికరెడ్డి. అలాగే ప్రభుత్వ పాఠశాలలకు మంజూరు అయిన వంట పత్రాలను పంపిణీ చేశారు.



# బ్రిడ్జి పై నుండి బోల్తా కొట్టిన వాహనం... ఒకరి మృతి

నేరడిగొండ ఆగస్టు 19 (నిజం చెపూతాం): బ్రిడ్జి పైనుండి వాహనం బోల్తా పడి ఒకరు మృతి చెందిన ఘటన మంగళవారం నేరడిగొండ మండల కేంద్రంలోనీ కుట్టి వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర నాగపూర్ నుంచి హైదరాబాదు వైపునకు వెళ్తున్న ఐచర్ కంటైనర్ వాహనం నేరడిగొండ మండల కేంద్రంలోని కుట్టి గ్రామం వంతెన వద్ద అదుపు తప్పి వంతెన పై నుండి క్రింద పడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ అనువాతే అనిల్ (38) వయస్సు క్యాబిన్లోని ఇరుక్కుని మృతి చెందాడు. మృతిదేహాన్ని క్రేన్ సహాయంతో బయటికి తీసిన పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో (బుధవారం) విద్యాసంస్థలకు సెలవు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 19 (నిజం చెపుతాం)జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రేపు (బుధవారం) నిర్మల్ జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. విద్యార్థుల రవాణా, ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా రహదారులు జలమయం కావడం, చెరువులు, ప్రాజెక్టులు నిండిపోవడం, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు ప్రయాణించడం కష్టసాధ్యమని పేర్కొన్నారు. రేపు (ఆగస్టు 20) జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఒకరోజు సెలవు అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప



బయటకు వెళ్లవద్దని కలెక్టర్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 9100577132లో సంప్రదించవచ్చని తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..**

మాడ్గుల ఆగస్టు 19 (నిజం చెపుతాం):ఆపద సమయంలో కార్పొరేట్ వైద్యశాలలో వైద్యం చేయించు కోవడానికి సీఎం సహాయ నిధి నుండి మంజూరయ్యే ఎల్ఓసి ప్రొసిడింగ్ ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.ఈ మేరకు మండలంలోని కోల్కులపల్లి గ్రామానికి చెందిన గుర్రం సంతోబ కు ఆమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో మంజూరైన 3 లక్షల ఎల్ఓసి ప్రొసిడింగ్ ను హైదరాబాదులో ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశామని ఆమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో



కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# పంట నష్టం సర్వే చేసి పరిహారం అందించాలి

**- భారీ వర్ష ప్రభావిత ప్రాంతాలపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**

**- దేగామ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇండ్లు మంజూరు చేయాలి**

**- ఇచ్చోడ ఆశ్రమ పాఠశాలకు శాశ్వత గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి**

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి ప్రేమేందర్ ఆగస్టు 19( నిజం చెపుతాం ): గత మూడు రోజుల నుంచి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు బోథ్ నియోజకవర్గంలోని 10 మండలాల్లో 20 వేల ఎకరాల వరకు పంట నష్టం జరిగిందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పెన్ గంగా భవన్ లో ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ బోథ్ ఎస్టీ నియోజకవర్గంలో అనేకమైన బీద కుటుంబాలు కేవలం పంటపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తారని అలాంటి వారికి ఈ





భారీ వర్షాల పట్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం బాధాకరమని కేవలం బోథ్ నియోజకవర్గంలోనే 20 వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగిందని కావున వారందరికీ సర్వే త్వరగా పూర్తి చేసి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. అదేవిధంగా బజార్ హత్నూర్ మండలంలోని దేగామ ప్రాజెక్టు నిర్వాసితులకు తీవ్ర నష్టం కలిగిందని వారికి పక్క ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఇచ్చోడ ఆశ్రమ పాఠశాలలో భారీ వరద చేరి విద్యార్థినీలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు దానికి పక్క కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరారు

# నిలోఫర్, ఎం ఎన్ జే ఆసుపత్రిలో బోనాల ఉత్సవాలు...





గండిపేట్, ఆగస్టు 19 (నిజం చెపుతాం): నీలోఫర్ ఎం ఎం జె ఆస్పత్రులలో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మంగళవారం నిలోఫర్ ఆసుపత్రి శ్రీ బంగారు లక్ష్మీదేవి ఆలయంతో పాటు ఎం ఎన్ జే ఆసుపత్రిలో శ్రీ కనకదుర్గ దేవాలయం కూడా అమ్మవారికి అత్యంత వైభవంగా బోనాల నిర్వహించారు.ఈ బోనాల ఉత్సవాలో భాగంగా నీలోఫర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్ కుమార్, సి ఎస్ ఆర్ఎంవో డాక్టర్ నాగజ్యోతి, డిప్యూటీ సి ఎస్ డాక్టర్ లాలూ ప్రసాద్, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ వినోద్ కుమార్, నిర్మల, సిబ్బంది శ్రీనివాస్, గోపాలకృష్ణ, అంజి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఎం.ఎన్.జే ఆసుపత్రి శ్రీ శ్రీ కనకదుర్గ దేవాలయ కమిటీ చైర్మన్ శివకుమార్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా టీఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగదీష్, ప్రధాన కార్యదర్శి ముజీబ్, ఆసుపత్రి డైరెక్టర్ శ్రీనివాసులు, సైఫాబాద్ పోలీస్ డివిజన్ ఏసిపి సంజయ్ కుమార్, నాంపల్లి సీఐ నారాయణరెడ్డి, ఎం ఎన్ జె టీఎన్జీవో యూనిట్ నేతలు కే చంద్రశేఖర్, రాజేష్ యాదవ్, బి శివకుమార్, విజయకాంత్, రవి, సాయి, శ్రీశైలం, రవి యాదవ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. కాగా వేడుకలకు హాజరైన అతిథులను ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.

# వర్షాన్ని లెక్కచేయకుండా రెండో వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**- ఎమ్మెల్యే వెంటే మున్సిపల్ కమిషనర్ మరియు పట్టణ కాంగ్రెస్ నాయకులు**

షాద్ నగర్ ఆగస్టు 19 (నిజం చెపుతాం )బీఒకవైపు ఎడతెరిపి లేకుండా వర్షం... పట్టణ ప్రజలకు బయటకు రావాలంటేనే చిన్నపాటి భయం... నాయకుల గురించి అయితే అసలు చెప్పనవసరం లేదు... కానీ అన్నిటిని పక్కకు పెట్టి, పడుతున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వర్షం గిర్షం జాంతానై... పట్టణ అభివృద్ధికి నేను సై అంటూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పట్టు వదలని విక్రమార్కుని లాగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో పర్యటించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పర్యటన సందర్భంగా రెండవ వార్డులోని ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే ముందు ఏకరువు పెట్టారు. అన్ని సమస్యలను సావధానంగా వింటూ ప్రతి ఒక్క సమస్యను కచ్చితంగా పరిష్కరిస్తానని వార్డు ప్రజలకు మాట ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కూడా ఎమ్మెల్యే శంకర్ వెంట నడిచి మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో గల సమస్యలను పూర్తిగా తెలుసుకున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తమ సమస్యలు వినడానికి మరియు పరిష్కరించడానికి వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను చూసి రెండవ వార్డులోని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. నాయకుడంటే ఇలాగే ఉండాలని అత్యవసర పరిస్థితులలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి అభినందనీయమని అన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...ప్రజల సంక్షేమం మరియు పట్టణాభివృద్ధే నా ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.



అలాగే, మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యం, సుఖవంతమైన ప్రయాణ వాతావరణం కల్పించడానికి కృషి చేస్తానని, షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 2వ వార్డుల్లో పర్యటించి, శానిటేషన్ పరిస్థితులు, రోడ్ల స్థితిగతులను పరిశీలించి, ప్రజా సమస్యలపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య మాజీ కౌన్సిలర్లు రాజేందర్ రెడ్డి శ్రీనివాస్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బచ్చలి నరేష్, అందే మోహన్ ముదిరాజ్, బచ్చలి రమేష్, ఖదీర్, రమేష్ గౌడ్, మాధవలు యాదవ్, శ్రీను నాయక్, మురళీమోహన్, మసూద్ ఖాన్, రవితేజ, శంకర్, శంకర్, భగవాన్ దాస్, మంగ అశోక్, మంగ మధు, తిరుపతి గౌడ్, ముబారక్ అలీ ఖాన్, యాదగిరి, మహబూబ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు...

# ఈ నెల 25 న జరిగే బీసీల సత్యగ్రహ దీక్షను విజయవంతం చేయాలి..



శేరిలింగంపల్లి, ఆగస్టు 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి జాతీయ బి.సి సంఘం అధ్యక్షులు వల్లెపు మాధవరావు. చట్టపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లేకుండా స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించే అధికార కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెప్పాలని , శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మాధవరావు డిమాండ్ చేశారు. రిజర్వేషన్ రావడం వలన ఉద్యోగ అవకాశాలు బీసీలకు లభిస్తాయని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల లోపు బీసీలకు 42% అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని . తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలలో బీసీలు పోటీ చేయడానికి ముందు వరుసలో ఉన్నారని. ముఖ్యంగా ఉన్నతమైన చదువులు చదివిన విద్యార్థులకు ప్రభుత్వాలు ఎన్ని మారినా ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని కనీసం బీసీలకు రిజర్వేషన్ కల్పించడం వలన చదువుకున్న మేధావులు స్థానిక సంస్థలలో సర్పంచిగా గెలవడం వలన. గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ఈనెల 25 తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పత్రిక ప్రకటనలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బి.సి సంఘం అధ్యక్షులు వల్లెపు మాధవరావు తెలిపారు .శేరిలింగంపల్లి బిసి కుటుంబ సభ్యులు సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయడానికి భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు .

# ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా బలరాం యాదవ్ చే సన్మాన కార్యక్రమం ..

శేరిలింగంపల్లి, ఆగస్టు 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరాం యాదవ్ ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ కాలనీ కి చెందిన గణేష్ యాదవ్ ను సన్మానించడం జరిగింది. గత 15 సంవత్సరాలు గా బొటానికల్ గార్డెన్ నుండి చుట్టుపక్కల ప్రాంతాలలో సరైన రోడ్డు సౌకర్యం లేని సమయం నుండి . కొండాపూర్ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫోటో అంటే ఈ భూ ప్రపంచం పై మనిషి జ్ఞాపకాన్ని రూపాన్ని చూపించేదే ఫోటోగ్రఫీ, ఇలాంటి మంచి వృత్తిని ఎంచుకొని ప్రతి ఒక్కరితో స్నేహ భావంగా మెదిలే గణేష్ ను ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శాలువతో సత్కరించి సన్మానించడం జరిగింది, అనంతరం శ్రీనివాస్, నవీన్ లు కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



బలరామ్ యాదవ్ తో పాటు రమేష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, వెంకటేశ్వర్లు, అవదీష్, నారాయణ, జయపాల్ రెడ్డి, అశోక్, సన్నీ యాదవ్, వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శిలా ఫలకాలకే పరిమితమైన బిటి రోడ్లు

**- నరకం అనుభవిస్తున్న ఆయా గ్రామాల ప్రజలు..**

**- చినుకు పడితే చిత్తడే..**

**- ప్రజా ప్రభుత్వమైన మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని ప్రజల వేడుకలు..**

**- గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే బీటీ రోడ్లుగా మారని వైనం...**

మాడ్గుల ఆగస్టు 19 (నిజం చెపుతాం): మండల పరిధిలోని ఇర్విన్ గ్రామపంచాయతీకి సమీపంలోని గ్రామాలైన దిల్ వార్ ఖాన్ పల్లి,గంగ్య నగర్ తండా,చెట్ల గుట్ట తండా,చౌట కుంట తండా,నర్సంపల్లి తాండ,ఆర్కపల్లి,రెడ్డిపురం మీదుగా ఆయా గ్రామాల ప్రజలు కేంద్ర బిందుగా ఉన్న ఇర్విన్ గ్రామానికి నిత్యం వివిధ పనుల నిమిత్తం కాలినడకన,ద్విచక్ర వాహనాలపై వీటితోపాటు ఇతర వాహనాలలో కూడా రాకపోకలు సాగిస్తుంటారు.ఈ ఏడాది కురిసిన వర్షాలకు ఆయా గ్రామాల నుండి ఇర్విన్ రహదారికి కలిసే లింకు రోడ్లన్నీ బురద మాయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఆయా గ్రామాల లింకు రోడ్లపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవ చూపి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి ఇబ్బందికరంగా ఉన్న మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చి ప్రజల



ఇబ్బందులను తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# ఎర్రవరం ఉగ్రలక్ష్మి నరసింహ స్వామి వారికి 10000 రూపాయలు ప్రకటించిన మేకల లక్ష్మణరావు వారి ధర్మపత్ని సుజాత

హుజూర్నగర్ మండలం ఆగస్టు 19 నిజం చెపూతాం న్యూస్ (రూరల్)

హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామ వాసులు మేకల లక్ష్మణరావు ధర్మపత్ని సుజాత వారు ఈరోజు ఎర్రవరంలోని ఉగ్ర బాల నరసింహ స్వామి వారికి పదివేల రూపాయలు విరాళం ప్రకటించిన వారు మాట్లాడుతూ బాల ఉగ్ర నరసింహ స్వామి ఎర్రవరం వెరిసిన స్వామి ప్రతి ఒక్క భక్తుడికి భక్తి పర్వంతో దేవుని కోరిన కోరికలు తీరుస్తాడు తీరుస్తాడని ప్రతి ఒక్కరూ భక్తి పర్వంతో దేవుని కోరుకుంటున్నారు నేను కోరిన కోరికను బాల ఉగ్ర నరసింహ స్వామి తీర్చినాడు కనుకనేను ఈరోజు నేను ముక్కు తీర్చుకున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో వారి వారి కుమారుడు అనిల్ కుమార్ సుజాత గారికి



దేవత కమిటీ సన్మానం చేసినారు ఇది కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మరియు దేవాలయ కమిటీ వారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

**- సమన్వయంతో జరిగే పండుగ వినాయక చవితి**
**- వర్షాలు కురుస్తున్నాయి.. అందరూ అప్రమత్తంగా ఉండాలి**
**- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన నిర్వాహకులదే బాధ్యత**
**- డీజే అనుమతి లేదు, విద్యుత్ అనుమతి తీసుకోవాలి**
**- నాగారం సిఐ నాగేశ్వరరావు**



నాగారం ఆగస్టు 19. నిజం చెపుతాంవినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, నిమజ్జనం సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని నాగారం సీఐ నాగేశ్వరరావు అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నాగారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాగారం మండలం ఫణిగిరి గ్రామంలోని ఆనంద్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన గణేష్ ఉత్సవాల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ నాగేశ్వరరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల సలహాలు, సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. గణేష్ ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు, బాధ్యతతో వ్యవహరించాలని చెప్పారు. ప్రభుత్వ అధికారుల సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరి కిషోర్ శర్మ, నాగారం ఎస్ఐ ఐలయ్య,ఎంపీడీవో మారయ్య, విద్యుత్ అధికారి మహేందర్ నాథ్,వివిధ గ్రామాల యువకులు, యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# కోదాడ పట్టణంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**- ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగూరే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన ఫోటోగ్రాఫర్లు-**



కోదాడ, ఆగస్టు 19 ( నిజం చెపుతాం )సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కోదాడ ఫోటోగ్రాఫర్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంచుకొని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిల్లుట్ల వెంకట మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అంటేనే గత తీపి జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది ఫోటో అంటే ఒక బొమ్మ కాదు ఆ ఫోటోలో నానా అర్థాలతో కూడిన ప్రతిఫలం కనిపిస్తుంది అలాంటి ఫోటోగ్రఫీ ఈ రోజులో కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తుంది ఫోటోగ్రాఫర్లందరూ యూనిటీగా ఉండి సమిష్టిగా యూనియన్ ని ముందుకు తీసుకెళ్లారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్ , సీనియర్ ఫోటోగ్రాఫర్ సాయి వంశీ రాంబాబు, శ్యామల సైదులు ,సలిగంటి మురళి, కృష్ణ, విష్ణు, సైదాచారి, సైదా, ఫని, మార్ల శేఖర్ రెడ్డి, నాగరాజు, నరసింహారావు, సురేష్, శ్రవణ్ , మనీ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలి



హుజూర్ నగర్ ఆగస్టు 18 నిజం చెపుతాం న్యూస్ ఎంచుకున్న క్రీడారంగంలో విశేష ప్రతిభ కనబరిచి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు హైదరాబాద్ హకీంపేటలో ఉన్న క్రీడా పాఠశాలకు ఎంపికైన నాలుగో తరగతి విద్యార్థులు పంగా శ్యామ్ కుమార్, కోలపూడి శ్రీమాన్ లను మంగళవారం అభినందించి మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు వారికి ఇష్టమైన ఇతర రంగాలలో కూడా రాణించేందుకు ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్, ప్రైమర్ ఇన్చార్జ్ నాగ కన్యా, పీఈటీలు నవీన్, లావణ్య విద్యార్థుల తల్లు తండ్రులు పంగా నరసింహారావు, కోలపూడి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్మలచెరువు గ్రామం వాసి అమరవరపు ప్రమోద్ కుమార్‌కి డాక్టరేట్



గరిడేపల్లి ఆగస్టు 19 (నిజం చెపుతాం) ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన డాక్టరేట్ ప్రధానోత్సవం లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మలచెరువు వాస్తవ్యులు అయిన అమరారపు సైదులు కుమారుడు అయినా అమరవరపు ప్రమోద్ కుమార్ కు, ఇంజనీరింగ్ లో డాక్టరేట్ రావడం ఎంతో గర్వంగా ఉంది. గ్రామంలో గ్రామపంచాయతీలో సీపర్ గా పని చేస్తూ తన కొడుకును, ఉన్నత చదువులను చదివించిన అమరవరపు సైదులు ను, గ్రామ పెద్దలు ఎంతగానో కొనియాడుతున్నారు. సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకు ఇంజనీరింగ్ లో డాక్టర్ రావడం అనేది మొదటిసారి ఎంతో కష్టపడి ఎన్నో కష్టాలను తట్టుకుని నిలబడి ఒక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలో లెక్చరర్ గా బోధన చేస్తూ తన భార్య, ముగ్గురు పిల్లలను సాదుకుంటూ, రాత్రి సమయం మరియు సెలవు రోజులలో కష్టపడి చదివి, ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ పొందిన అమరవరపు ప్రమోద్ కుమార్ ఎందరికో ఆదర్శం,ప్రమోద్ మాట్లాడుతూ దళిత జాతిలో పుట్టినా నేను నాన్న కష్టం చూసి కష్టపడి చదివాను. గ్రామంలో అందరూ చూపించిన అభిమానం సంతోషంగా ఉంది.

# క్షేత్రపాలకుడు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం





హుజూర్నగర్ మండలం ఆగస్టు 19 నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో శ్రీ శాల్మలి కంద ఆదివారహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానంలో ప్రతి మంగళవారం క్షేత్రపాలకుడు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం ఆకు పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈరోజు మంత్రి ప్రగడ లీలావతి పుట్టినరోజు సందర్భంగా మంత్రి ప్రగడ రమేష్ ధర్మపత్ని లీలావతి దంపతులు బూరుగడ్డ వాస్తవ్యులు ఇట్టి కార్యక్రమంలో జరిపించడం జరిగినది ఏకాదశి శ్రావణ మంగళ వారంసందర్భంగా ఉదయం 10: 34 నిమిషాలకు సహస్రనామ పాల పుష్పార్చన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమం చేయించిన వారు సలిగంటి శివ ధర్మపత్ని భవాని దంపతులు కేత వారి గూడెం వాస్తవ్యులు అన్నప్రసాద వితరణ చేయించినారు తదుపరి బేతాహెూళ్ళ చేన్నారి గూడెం ఆచర్లగూడెం వారిచే భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలను యరగాని వీరస్వామి ధర్మపత్ని లక్ష్మి దంపతులు బూరుగడ్డ వాస్తవ్యులు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ధర్మకర్తల తిరిపిశెట్టి హరీష్ కుమార్ కోలా కృష్ణ ప్రసాద్ గంధం అంజయ్య వేముల నరసింహారావు నేరుగా మేరుగా కవిత పెనుబల్లి హనుమంతరావు మరియు ఆలయ కార్ల నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు హరీష్ కుమార్ ఆచార్యులు శ్రీనివాసచార్యులు రఘుమోహన్చార్యులు మరియు ఎరగాని రామస్వామి గౌడ్ ఎరగని గోపాలం కొత్త ప్రవీణ్ కుమార్ సురభి సైదులు వీరయ్య చంద్రయ్య చంద్ర రెడ్డి మరియు అనసూయమ్మ కళావతి మంగమ్మ అనిత సావిత్రమ్మ అంజలి పార్వతమ్మ లక్ష్మి దుర్గమ్మ ప్రవళిక మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# పాఠశాలల,బస్సుల డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి





**- డ్రైవర్స్ ఏ చిన్న తప్పు చేసినా.. స్కూల్ యాజమాన్యందే బాధ్యత**
**- ప్రతి స్కూల్ బస్సులోను తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను అమర్చాలి**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 19 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాపరిధిలోని ప్రవేట్ స్కూలు బస్సుల డ్రైవర్లకు జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. స్కూల్, యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్ఫోన్లు ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్ లలో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. బస్సులో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని ఎస్పీ పేర్కొన్నారు. పిల్లల భద్రత కోసం మీరు ట్రాఫిక్ నియమాలను పాటించాలి, విద్యార్థులను ఎక్కించేటప్పుడు మరియు దించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి మరియు బస్సును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సిగ్నల్స్ వద్ద, మూల మలుపుల వద్ద, ప్రధాన కూడల్లా వద్ద వేగాన్ని నియంత్రించండి. విద్యార్థుల భద్రత కోసం విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు మరియు దిగేటప్పుడు జాగ్రత్త వహించండి. బస్ పూర్తిగా ఆగిన తరువాత పిల్లలను ఎక్కించడం, దించడం కోసం ఒక వ్యక్తిని విద్యార్థులకు సహాయంగా ఏర్పాటు చేయాలి. బస్సును ప్రతిరోజూ తనిఖీ చేయండి. టైర్లు, బ్రేక్లు మరియు ఇతర ముఖ్యమైన భాగాలను పరిశీలించండి. ఏవైనా సమస్యలు ఉంటే, వాటిని యాజమాన్యం కు చెప్పి వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోండి. విద్యార్థులను అప్రమత్తంగా ఉంచడం కోసం విద్యార్థులకు బస్సు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించండి. బస్సులో ప్రవర్తన ఎలా ఉండాలో వారికి చెప్పండి. విద్యార్థులు మీ బస్సులో సురక్షితంగా ప్రయాణించేందుకు మీరు బాధ్యత వహించాలి అనే విషయం గుర్తుంచుకోండి. మొదటగా ప్రథమ చికిత్స కిట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచండి. బస్సులో అగ్నిమాపక యంత్రం ఉంచుకోవాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండండి. సమయపాలన పాటిస్తూ సమయానికి బస్సును నడపడానికి ప్రయత్నించండి. విద్యార్థులతో ఓపిక, సహనంగా ఉంటూ మంచి ప్రవర్తనతో ఉండండి. పిల్లలకు ఏదైనా సమస్య తలెత్తితే, దానిని పరిష్కరించడానికి, యాజమాన్యం, తల్లితండ్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నించండి. మీకు అవసరమైనప్పుడు తగినంత విశ్రాంతి తీసుకోండి. బస్సులో భద్రత యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు ఎప్పటికప్పుడు గుర్తు చేయండి, అవగాహన కల్పించండి. ఈ సూచనలను అనుసరించడం ద్వారా, మీరు పాఠశాల బస్సును సురక్షితంగా నడపగలరు మరియు విద్యార్థుల రక్షణ, భద్రత సురక్షితంగా ఉంటుంది. స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం మత్తులో స్కూల్ బస్సులు నడిపినట్లు గుర్తిస్తే అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, ఏదైనా ప్రమాదం జరిగితే స్కూల్ యాజమాన్యం పైన కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, ట్రాఫిక్ ఆర్ఎస్సై, సురేందర్,ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది స్కూల్స్, డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తారంగా వర్షాలు కురుస్తున్న వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**- వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 19 (నిజం చెపుతాం)మంగళవారం కలెక్టర్ సరళాసాగర్, రామన్ పాడ్ ప్రాజెక్టులను సందర్శించి సైఫాన్ గేటు ద్వారా, క్రస్ట్ గేటు ద్వారా ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించారు. సరళాసాగర్ ప్రాజెక్టుకు వరద ఎక్కడి నుండి వస్తుంది, ప్రాజెక్టు నుండి వెళుతున్న నీరు ఎక్కడికి చేరుకుంటుంది, ప్రమాదకర కాజ్ వే లు, కాలువలు ఎక్కడెక్కడ పొంగిపోర్లుతున్నాయి ప్రజలు వాటిని దాటకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు అనే వివరాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కాలువలు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీస్ సిబ్బందిని పెట్టాలని ఆదేశించారు. వరుసగా ఎడతెరపి లేని వర్షాల కారణంగా మట్టి మిద్దెలు, ప్రహరీలు, శిథిలావస్తలో ఉన్న ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉంటుందని, అలాంటి వాటిని గుర్తించి కుటుంబాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల గ్రామాలు, నది పరివాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ ఎస్. ఈ. చంద్రశేఖర్, ఈ . ఈ. జగన్మోహన్, తహశీల్దార్లు జె. కే. మోహన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం..



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 19 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో ఈరోజు వనపర్తి పట్టణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎన్నో సామూహిక కార్యక్రమాలు చేపడతారు అదేవిధంగా నేడు నిర్వహించినటువంటి ప్రోగ్రాం ( వల్లబ్ నగర్ ) వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ ,వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు

## ఫోటో జర్నలిస్ట్ వీరగోని రజిని గౌడ్ ని సన్మానించిన రావుల



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 19 (నిజం చెపుతాం) తెలంగాణ బెస్ట్ ఫోటో గ్రాఫర్ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ ఫోటో గ్రఫీ డే సందర్భంగా తెలంగాణ భవన్ లో నమస్తే తెలంగాణ సీనియర్ ఫోటో జర్నలిస్ట్ వీరగోని రజినీ గౌడ్ ని సత్కరించిన మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి, మరియు మాజీ కార్పొరేషన్ ఛైర్మన్స్ గ్యాదరి బలమల్లు, ఏరోళ్ల శ్రీనివాస్,గెల్లు శ్రీనివాస్ యాదవ్,బీసీ కమిషన్ మెంబెర్ శుభప్రద్ పటేల్, బి ఆర్ ఎస్వీ ఉపాధ్యక్షులు తుంగ బాలు,సీనియర్ లీడర్ గౌతమ్ ప్రసాద్ మరియు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు...

## వనపర్తిలో ఘనంగా బోనాల పండుగ





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 19 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం బోనాల (పోచమ్మ పండగ) పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ప్రతి శ్రావణమాసంలో మఖ కార్తె ప్రారంభం అయిన తర్వాత ప్రతి మంగళ, శుక్రవారాలలో బోనాలు సమర్పిస్తారు. మొదటి బోనమును దేవాలయ వంశంపార పర్య ధర్మకర్తలు చుక్క సత్యం కుటుంబ సభ్యులు మొదట సర్కార్ బోనం ను పోచమ్మ తల్లికి సమర్పిస్తారు. అనంతరం పట్టణ ప్రజలు పోచమ్మ తల్లిని దర్శించుకుంటారు. మహిళలు, చిన్నారులు ఉదయమే తల స్థానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి బోనం కుండకు పసుపు, కుంకుమ, వేపమండలతో అలంకరించి, నైవేద్యము వండి అలంకరించిన బోనం కుండలో పేట్టి తలపై పెట్టుకుని డప్పు వాయిద్యాల మధ్య కుటుంబ సభ్యులు, కాలనీవాసులు ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ దేవాలయంలో పోచమ్మ తల్లికి బోనం, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లాపాపలలను చల్లగా చూడాలని తల్లిని వేడుకున్నారు.

## బాల్యవివాహాలను నిర్మూలించాలి...





**- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 19 (నిజం చెపుతాం)బాల్య వివాహాలను నిర్మూలించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలికలకు లేదా 21 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలలకు వివాహాలు జరిపిస్తే చట్ట ప్రకారంగా శిక్ష అర్హులు అవుతారని తెలియజేశారు. మైనర్లకు జరిగిన వివాహాలను బాధితులు మేజర్లు అయినా రెండు సంవత్సరాల లోపు వివాహాన్ని రద్దు చేసుకోవడానికి జిల్లా న్యాయస్థానంలో పిటిషన్ వేసుకోవచ్చు అని తెలియజేశారు. మరియు మోటార్ వెహికల్ యాక్ట్, పోక్సో యాక్ట్, మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏం రఘు, శ్రీ సూర్యనారాయణ గారు వనపర్తి పాఠశాల అధ్యక్షులు,మందడి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రబంధకారిని ఉపాధ్యక్షుల, శ్రీ కిషోర్ కుమార్ పాఠశాల ప్రధానాచార్యులు ఆచార్య మాతాజీల బృందం పాల్గొన్నారు.

## బిక్కవోలు మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి అగస్ట్:-19తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం ఆంధ్ర షిర్డీ సాయి కళ్యాణ మండప%శీ%లో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా బిక్కవోలు మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్ని, అసోసియేషన్ అధ్యక్షులు మరుక్కుర్తి అశోక్, సెక్రటరీ రఘు మరియు అసోసియేషన్ సభ్యుల ట్రెజరర్ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు, శ్రీను, ఉప కార్యదర్శి, కృష్ణారెడ్డి తో ప్రమాణ స్వీకార%శీ% చేయించి అనంతరం యూనియన్ లో ఉన్న సీనియర్ ఫోటో గ్రాఫర్స్ పల్లి సతీష్ రెడ్డి, రమణ, కిరణ్ లు సత్కారం చేశారు.అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డి కి, అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమంత్ ని యూనియన్ సభ్యులు సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూప్రధానంగా ఫోటోగ్రఫీ దాదాపు 200 సంవత్సరాల నుంచి అనేక పెను మార్పులు సంభవించాయని .గతంలో ఒక ఫోటోగ్రాఫ్ తీసిన తర్వాత చూడాలంటే చాలా సమయం తీసుకునే పరిస్థితి ఉండేదని, కానీ ఈనాడు ఆ విధంగా కాదు ఒక్క సెకన్ లోనే తీసిన ఛాయాచిత్రం ఎలా ఉంది అనేది మనం చూసే వెసులుబాటు కల్పించడం జరుగుతుందన్నారు,ఫోటోగ్రఫీలో అనేక మార్పులు రావడం జరిగిందని,ఈ మార్పులకు అనుగుణంగా ఫోటోగ్రఫీ వృత్తిని నమ్ముకుని చాలామంది జీవనం సాగించడం జరుగుతుందని,ఇటీవల మొబైల్స్ లో ఏదైతే ఫోటోలు తీసుకునే అవకాశం ఉందో దాని వలన ఫోటోగ్రాఫర్స్ కు జీవన ఉపాధి దెబ్బతీసే పరిస్థితి ఏర్పడిందని, ముఖ్యంగా ఫోటోగ్రాఫర్స్ ఎన్నో ప్రయశాలు పడి తీయడం జరుగుతా ఉంటుందని 1986 లో వరదలు వచ్చినప్పుడు ఆ రోజు ఏదైతే మండపేట లో ఒక ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఆ వరదలలో ఏడిద బ్రిడ్జి దగ్గర వారు ఆ ప్రవాహంలో కొట్టుకుపోవడం జరిగిందని,ఇటువంటి ప్రమాదకరమైన పరిస్థితిని ఎదుర్కొంటూ వృత్తిని నిర్వహించే వారందరికీ తప్పనిసరిగా భద్రత కావాలని ఆ భద్రతను తీసుకునే విధంగా ఈ సంఘ సభ్యుల%శీ%దరూ కృషి చేయాలన్నారు,మీకు ఏ విధమైన సహాయ,సహకారాలు ప్రభుత్వం ద్వారా కావలసి వచ్చిన మేము తప్పనిసరిగా మీకు ఆ విషయంలో మా వంతు సహకారం అందివ్వడం జరుగుతుందన్నారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం ఎన్డీఏ నాయకులు, బలభద్రపురం ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు,బిక్కవోలు మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,స్టేట్ నాయకులు, పోసిన వీరేంద్ర, యూనియన్ జిల్లా యూనియన్ మరియు రంగంపేట, అనపర్తి, పెద్దపూడి, రాయవరం మండలాల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా పీహెచ్డీ పట్టా అందుకున్న డాక్టర్ ఎం. సురేందర్

- కూలీ పనుల నుండి పీహెచ్డీ వరకు - డాక్టర్ సురేందర్ ప్రేరణా యాత్ర
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థి నుంచి ఆంగ్ల విభాగాధిపతి వరకు
- చదువు మాత్రమే నా ఆస్తి డాక్టర్ ఎం. సురేందర్
- రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్డీ పట్టా అందుకున్న డాక్టర్ ఎం. సురేందర్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 19 (నిజం చెపుతాం)జీవిత ప్రయాణం ఓ సాధారణ వ్యక్తి నుండి అసాధారణ వ్యక్తిగా రూపాంతరం చెందిన కథ. ఇది కేవలం ఒక వ్యక్తి గాథ కాదు, విద్యతో కష్టాలను జయించగల శక్తిని ప్రతిబింబించే స్ఫూర్తిదాయక గాథ.

### పేదరికపు మట్టిలో పుట్టిన కల......

పేదరికం ఎంతటి గగనమైన అడ్డంకిగా ఎదురైనా, చదువు ఆపకూడదని తన తల్లిదండ్రులు ముచ్చుమారి సుందరయ్య %-% ఎల్లమ్మలు చేసిన సలహా సురేందర్ జీవితానికి బలమైన పునాదిగా నిలిచింది. తల్లిదండ్రులు కూలికి వెళ్లే బాధను చూశాడు, ఆ కష్టాలే అతని గమ్యాన్ని తీర్చిదిద్దాయి.కూలి పనులనుండి కలల పనితీరం వరకు వనపర్తి రైస్‌మిల్లులో కూలి పని, హైదరాబాద్‌లో మేస్త్రీల చెయ్యి కింద కార్మికుడిగా పని %-% ఇవన్నీ చిన్ననాటి కఠిన అనుభవాల జ్ఞాపకాలు. కానీ సెలవుల్లో కూలి పనులు చేయడం చదువుపై ప్రేమను తగ్గించలేదుబీ మరింత పెంచింది.

### అన్నదమ్ముల స్ఫూర్తి....

అన్నయ్యలు సురేష్, ధర్మరాజు, నరేందర్ గార్ల ఆర్థిక సహకారం సురేందర్ కలలకు ఊపిరినిచ్చింది. ముఖ్యంగా డాక్టర్ ధర్మరాజు, స్వయంగా ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఆంగ్లంలో పీహెచ్డీ పూర్తి చేసి, సురేందర్ కి మార్గదర్శకుడయ్యాడు. ఢిల్లీలో ఎన్ ఈ టి కోచింగ్ తీసుకోవడంలో సురేష్ అన్నయ్య చేసిన తోడ్పాటు మరువలేనిది.ప్రభుత్వమే నా పోషకుడుప్రథమ తరగతి నుండి పీహెచ్డీ వరకు సురేందర్ చదువుకున్నది పూర్తిగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలోనే.“ఒక మాటలో చెప్పాలంటే ప్రభుత్వమే నన్ను పోషించింది. అందుకే నాకు ఈ అవకాశం కల్పించిన రాజ్యాంగానికి నా పాదాభివందనం. చదువు చెప్పిన ప్రతి గురువుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు,” అని డాక్టర్ సురేందర్ భావోద్వేగంతో పంచుకున్నారు.

### ఆంగ్ల భయాన్ని అవకాశంగా మార్చిన యాత్ర...

ప్రభుత్వ పాఠశాలలో చదివినప్పుడు ఆంగ్లం అనేది ధనికులకు మాత్రమే పరిమితమైన భాష అన్న భావన ఉండేది. కానీ ఆ అడ్డంకిని ఓడించాలని నిశ్చయించుకుని, ఆంగ్లంలోనే ముందుకు దూసుకెళ్లాడు. ఎం ఏ ఇంగ్లీష్, , ఎన్ ఈ టి, ఎస్ ఈ టి, పీహెచ్డీ తో పాటు ఎమ్మెస్సీ సైకాలజీ, ఎంఏ మాస్ కమ్యూనికేషన్, జర్నలిజం వంటి పలు విద్యావిశేషాలను సాధించాడు.“నా ఆస్తి అంతా చదివే”

### సురేందర్ చెబుతున్న మాటలు.....

“మన మాటలను వినాలంటే, మన ఆలోచనలకు విలువ దక్కాలంటే మనకు చదువు ఉండాలి. అందుకే నేను చదువుతోనే యుద్ధం చేశాను. నా ఆస్తి అంతా చదివే.”ప్రస్తుతం

డాక్టర్ ఎం. సురేందర్ ప్రస్తుతం పాలమూరు యూనివర్సిటీ, పిజి సెంటర్, కొల్లాపూర్ లో ఆంగ్ల విభాగం అధిపతిగా (హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్) బాధ్యతలు నిర్వహిస్తున్నారు.తన భార్య గరిశందుల సరిత కూడా ఉస్మానియా యూనివర్సిటీ లో తెలుగు విభాగంలో పీహెచ్డీ సిద్ధాంతం సమర్పించి, త్వరలో పట్టా అందుకోబోతోంది.

### తన పీహెచ్డీ అంకితం...

“నా పీహెచ్డీ ని నా తల్లిదండ్రులు సుందరయ్య %-% ఎల్లమ్మలకు, నా జీవిత భాగస్వామి సరితకు, ప్రతి ఆంగ్ల భాషాభిమానికి అంకితం చేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి ఆంగ్ల భయం లేకుండా నవ్వుతూ, ఆడుతూ, పాడుతూ నేర్చుకునే పద్ధతులు రూపొందించడమే నా కృషి,” అని డాక్టర్ సురేందర్ తన పీహెచ్డీ సారాంశాన్ని తెలియజేశారు.

### ముగింపుగా....

సాధారణ కూలీ కుటుంబంలో పుట్టిన బాలుడు, కష్టాలను మెట్లుగా మార్చుకుని, విద్యను ఆయుధంగా మలుచుకుని, పీహెచ్డీ శిఖరాన్ని అందుకున్నాడు. డాక్టర్ ఎం. సురేందర్ కథ ప్రతి విద్యార్థికి, ప్రతి ఉపాధ్యాయునికి, ప్రతి తల్లిదండ్రికి ఒక ప్రేరణ.

## గద్వాల కలెక్టర్ తో సమావేశమైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 19 (నిజం చెపుతాం) జోగులాంబ గద్వాల జిల్లా లో నియోజకవర్గ పరిధిలోని నెలకొన్న సమస్యలపై నేడు మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు తో కలిసి,గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తో ప్రత్యేక సమావేశమై,వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వినతిపత్రంలో సమర్పించిన అంశాలపై మాజీ మంత్రి మాట్లాడుతూ. జోగుళాంబ గద్వాల జిల్లాకు ఈ సంవత్సరం పంటకు సాగుకు సరిపడే విధంగా కాకుండా గత సంవత్సరం నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఈ సంవత్సరం వానకాలంనకు 15 వేల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించింది.ఇప్పటి వరకు వివిధ సంస్థల ద్వారా రైతులు 14,500 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి వినియోగించుకున్నారు.కాని ఇంకా 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అత్యవసరం,యూరియా లేక రైతులు తల్లడిల్లుతున్నారు.ఈ జిల్లాకు(గద్వాల) రావలసిన యూరియా వాటా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారముంది. రైతులు ప్రతి రోజు వ్యవసాయ పనులు వదిలిపెట్టి యూరియా కొరకు పడిగాపులు కాస్తున్నారు. వెంటనే యూరియా రాకపోతే రైతులు నష్టపోయే ప్రమాదముంది.. సమైక్య రాష్ట్రంలో చేపట్టిన జూరాల ప్రాజెక్టు నత్తనడక సాగిన సంగతి అందరికి తెలిసిందే.జూరాల ప్రాజెక్టు వద్ద గేట్ల ఇనుపతాళ్ళు తెగిపోవటంతో బి.ఆర్.యస్. పార్టీ పరిశీలించి ప్రభుత్వం దృష్టికి పత్రికల ద్వారా తెసుకెళ్ళి ఇనుప రూప్ లు,రబ్బర్ సీళ్ళు ఇతర సాంకేతిక సామాగ్రి గేట్లకు మార్చాలన్న, వాటిని అమర్చాలన్నా స్టాప్ గేటును జలాశయం గేట్ల వెనుక భాగంలో అడ్డుగా పెట్టి ముందు భాగంలో గేట్ల మరమ్మతులు చేయాలని కోరగా అందుకు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డ పరిశీలన చేసి ఇందుకు కావలసిన ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించినారు. అయితే అధికారులు వీటి మరమ్మతు కొరకు దాదాపు 4 కోట్ల రూపాయలు అవసరమని ప్రతిపాదనలు పంపించి రెండు నెలలు గడుస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు. ప్రసుత్తం జూరాల వరద 2 లక్షల క్యూసెక్కులు ఉంది.వరద 5.6 లక్షల క్యూసెక్కులు దాటితే అన్ని గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదలవలసి ఉంటుంది.అట్టి సమయంలో గేట్లు మొరాయిస్తే పరివాహక ప్రాంతంలో వరద జలాలు వెనక్కుమళ్ళి గ్రామాలు ముంపునకు గురై తీవ్రమైన నష్టం జరిగే అవకాశం ఉంటుంది.వారం రోజుల క్రితం జరిగిన రాష్ట్రస్థాయి ప్రాజెక్టుల పరిస్థితిపై సమీక్ష సమావేశంలో జూరాల గేట్ల మరమ్మతు అంశం చర్చకు రాకపోవడం దారుణం.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గేట్ల మరమ్మతుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము.రాష్ట్రంలోని అన్ని నదులు పొంగి పొర్లుతున్నా రాష్ట్ర ప్రభుత్వం నీళ్ళను ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నింపాలన్న ధ్యాస లేదు. గద్వాల నియోజక వర్గంలోని సంగాల రిజర్వాయర్ 0.6 టి.యం.సి. సామర్థ్యం కలదు.అదే విధంగా తాటికుంట రిజర్వాయర్ సామర్థ్యం 1.5 టి.యం.సి. కలదు. అయితే ఇంతవరకు తాటికుంట రిజర్వాయర్ ను కేవలం 0.5 టి.యం.సి. నీటిని మాత్రమే నింపినారు.సంగాల రిజర్వాయరు ఇంతవరకు నీటిని నింపలేదు అని అన్నారు.నెట్టెంపాడు ప్రాజెక్టు పథకంలోని 99,100 ప్యాకేజిలను పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# వృద్ధులకు నూతన వస్త్రాల పంపిణీ



కాకినాడ, ఆగస్టు 19 (నిజం ప్రతినిధి): రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని హరీష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా చింతపల్లి అజయ్ మాట్లాడుతూ తమ నాయకుడు సానా సతీష్ బాబు తన జన్మదినోత్సవాన్ని ఫ్లెక్సీలు, బ్యానర్లు తదితర వాటికి వినియోగించకుండా ప్రతి రూపాయి వృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులకు వెచ్చించాలని ఆదేశించినందున ఆ దిశగా వృద్ధులకు నూతన వస్త్రాలు, పండ్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు తమ పుట్టినరోజులను ఎంతో ఆడంబరంగా జరుపుకుంటారని కానీ సానా సతీష్ బాబు తన పుట్టినరోజును నిరాడంబరంగా పదిమందికి ఉపయోగపడే విధంగా చేయమని ఆదేశించడం హర్షనీయమన్నారు. తలాటం హరీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పి, శేషు ,రవికిరణ్, రాము ,శేఖర్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, పి. ధర్మచంద్ర రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో కుక్కలు బాబోయ్ కుక్కలు

**- పెరిగిపోతున్న గ్రామ సింహాలు**

**- భయపడుతున్న ప్రజలు**





మచిలీపట్నం, ఆగస్టు 19, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో గ్రామసింహాల సంచారం నానాటికి పెరిగిపోతోంది.పరిస్థితి ఎలా ఉందంటే పట్టణ జనాభా ఎలా పెరిగిపోతుందో అదేవిధంగా కుక్కల సంఖ్య క్రమేణా పెరుగుతోంది. ఏ వీధి చూసినా ఏ మున్నది గర్వకారణం,గ్రామ సింహాల సంచారం తప్పితే అన్నట్లు వీటి బెడత నానాటికి ఎక్కువవుతోంది అని ప్రజలు భయపడుతున్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో కుక్కల దాడులతో తీవ్రంగా గాయపడిన,మరణించిన వారి సంఖ్య తక్కువేమీ కాదు.వీరిలో అభం శుభం తెలియని పసిపిల్లలు సైతం ఉన్న విషయం తెలిసిందే.వీటి నియంత్రణకు ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.కాలు బయట పెడితే చాలు కుక్కలు ఎక్కడ మీద పడి కరుస్తాయేమోనని ప్రజలు హడలి చస్తున్నారు.ముఖ్యంగా తెల్లవారు జామున నడకకు వెళ్ళే వారిపై ఇటీవల కుక్కలు దాడులు చేయటం జరుగుతున్నాయి.మహిళలు అయితే భయం భయం గానే ఉదయపు నడకకు వెళుతున్నారు.కాస్త గుంపులు గుంపులుగా వెళితే పరవాలేదు,కానీ ఒక రిద్దరు గా వెళుతుంటే మీదపడి కుక్కలు దాడులు చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.అంతే కాకుండా ఉదయం పూట విద్యార్థులు సహజంగా ప్రైవేటులకు వెళుతుంటారు.పిల్లలు సైకిళ్లపై వెళుతుంటే కుక్కలు వెంటపడటం,మీదపడటం చేస్తున్నాయని విద్యార్థులు బావురు మంటున్నారు.ద్విచక్ర వాహన దారులు సైతం రోడ్లపై వెళుతుంటే వారికి ప్రాణ సంకటంగా వుంటోంది.కుక్కల సంచారం చాలా ఎక్కువ సంఖ్యలో ఉండటంతో అనేకమంది వాహనాలనుండి కింద పడిన సంఘటనలు అనేకం.న్యాయస్థానాల తీర్పుల కారణంగా కొన్ని సంవత్సరాలనుండి,నగర పాలక సంస్థ అధికారులు వీటి నియంత్రణకు సరైన చర్యలు చేపట్టలేదు.కానీ చట్ట ప్రకారం కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకున్నట్లు అయితే ప్రజలకు ఉపశమనం కలిగేది.కానీ ఎక్కడా అటువంటి పనులు తీసుకున్న దాఖలాలు లేవు.దీనికారణంగా సమస్య జటిలంగా మారుతోంది తప్పితే,పరిష్కారానికి మాత్రం నోచుకోవడం లేదు.పట్టణంలో అనేక వార్డుల్లో గ్రామ సింహాల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది.ఇప్పటికే పశువుల సంచారాన్ని నియంత్రించలేక పోతున్నారు.దానికి తోడు ఈ కుక్కల సమస్య ప్రజలను పట్టి పీడిస్తోంది.దీని నుండి కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.కానీ నగర పాలక సంస్థ అధికారులు మాత్రం సరైన చొరవ చూపించటం లేదన్న అపవాదు ఉంది.

# బ్లాక్ బ్యాంకుపై ఫిర్యాదు మేరకు కమిటీ నియామకం



కాకినాడ, ఆగస్టు 19 (నిజం ప్రతినిధి): కాకినాడకి చెందిన యువసేన బ్లడ్ బ్యాంకు, రక్తదాన శిబిరాల ద్వారా అవసరానికి మించి ఎక్కువ రక్తాన్ని సేకరిస్తున్నారని, తక్కువ శాతం జీజీహెచ్కు రక్తం ఇస్తున్నారని, జిల్లా నుంచి బయట ప్రాంతాలకు రక్తాన్ని పంపిస్తున్నారని ఆపోపణలపై కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఇటీవల లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ బొజ్జా ఐశ్వర్య ఫిర్యాదు చేశారు. దీనిపై డీపీఎంవో డా. లక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ లు డా.అరుణ, డా. ప్రభాకర్తో కూడిన బృందంతో విచారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు డీఎంహెచ్వో డా. నరసింహానాయక్ తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో బృందం విచారణ పూర్తి చేసి నివేదిక అందిస్తుందన్నారు. వివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ ఆరోపణలకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో సైతం ఫిర్యాది బొజ్జా ఐశ్వర్య మాట్లాడిన ఓ వీడియో హల్చల్ చేస్తుంది. ఈ వీడియో ఆమె చేసిన ఆరోపణలు ఇలా ఉన్నాయి. ఒక శాతం సేవచేసి, 99 శాతం తన స్వార్ధానికి వ్యాపారం చేస్తున్నాడని ఆపోపణలు వినిపిస్తున్నాయని ఆమె తెలిపారు. అవసరానికి మించి రక్తం సేకరిస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి ఆరోపణలు ఉన్న సమయంలో ఇటువంటి బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించడం ఎంతవరకూ సమంజసమో తెలిపాలన్నారు. ఆరోపణలు ఉన్న బ్లడ్ బ్యాంకులపై ప్రజాప్రతినిధులు సపోర్ట్ చేయడం కరెక్ట్ కాదన్నారు. వాస్తవాలు బయటకు వచ్చే వరకూ స్థానిక ప్రజా ప్రతినిధులు సపోర్ట్ చేయరాదన్నారు. ఒక వేళ బ్లడ్ బ్యాంకులో ఎటువంటి లోపాలు లేవని తేలితే నేనే బ్లడ్ బ్యాంకును సపోర్ట్ చేస్తామని ఆమె పేర్కొన్నారు. దీనిపై యువసేన రక్తనిధి అధ్యక్షుడు సతీష్ను వివరణ కోరగా రక్తం ఎంత సేకరించాం.. క్యాంపుల ఎంత సేకరించాం.. బ్లడ్ బ్యాంకులో ఎంత స్టాక్ ఉంది.. ఆసుపత్రికి ఎన్ని బ్యాగ్లు ఇచ్చాం.. అన్ని రివరాలు రికార్డు ఉంది. మాది ప్రభుత్వం గుర్తింపు పొందిన సంస్థ. ప్రభుత్వం నిబంధనల ప్రకారం రూ.1550కి రక్తం ఇస్తున్నాం. అంతకు మించి ఎక్కువ తీసుకుంటే కేసు అవుతుంది. మా రక్తనిధిలో తప్పులు చేసామో లేదో కమిటీ తేలుస్తుందన్నారు. సేకరించిన రక్తంలో 30 శాతం జీజీహెచ్కు అందిస్తున్నాం. ఆధారాలతో సహా అధికారులకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాం.

# సంచార జాతుల్లో చైతన్యం తీసుకు వస్తాం

**- బిజెపి నాయకులు**



మచిలీపట్నం, ఆగస్టు 19, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. దేశంలోని సంచార జాతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని భారతీయ జనతా పార్టీ నాయకులు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ గిరిజనమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉపాధ్యక్షుడు చలమచర్ల పద్మరాజు ,బిజెపి జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ లు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో సంచార జాతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని చెప్పారు.అయితే దురదృష్టం కొద్ది వాటి ఫలాలు వారికి జేరటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకు ప్రధాన కారణం వారికి స్థిరనివాసం లేకపోవటమే అని అన్నారు.సంచార జాతుల్లో ఎక్కువ శాతం మంది స్థిరంగా ఒక చోట నివాసం ఉండటం లేదని తెలిపారు.దీని కారణంగా వీరికి ఆధార్ కార్డులు ఇవ్వటానికి అవకాశం లేకుండా పోతోందని చెప్పారు.కేంద్ర,రాష్ట్ర సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదని గుర్తు చేశారు.వీరిలో అక్షరాస్యత చాలా చాలా తక్కువగా ఉండటమే అందుకు కారణమని వివరించారు.అందుకనే వీరిలో స్పూర్తి నింపేందుకు భారతీయ జనతా పార్టీ ప్రత్యేక చర్యలు చేపట్టిందని అన్నారు.ఈ నెల 30వ తేదీన విజయవాడలో సంచార జాతుల్లో స్పూర్తి నింపేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి .వి. ఎన్.మాధవన్ ఈ నెల 30 వ తేదీన విజయవాడలో జరగనున్న స్పూర్తి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయు చున్నారని తెలిపారు. దీనిని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని కోరారు.ఈ సందర్భంగా స్పూర్తి కర పత్రికను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు పంతం వెంకట గజేంద్ర,ఘంటా సతీష్ కుమార్,బొడ్డు సునీల్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కురసాలకు పితృవియోగం...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్ట్ 19: - వైసీపీకి చెందిన మాజీ మంత్రి, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తండ్రి సత్యనారాయణ కన్నుమూశారు. మంగళవారం ఒక ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. కురసాల గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడతున్నారు. కురసాల పార్థివ దేహానికి వైసీపీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వంగా గీత, తోట నరసింహం, దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాల కృష, గుడివాడ అమర్నాథ్, మార్గాన భరత్, తోట రాంజీ, అల్లి రాజబాబు, దవులూరి దొరబాబు, జక్కంపూడి రాజా, అనంతబాబు, జమ్మలమడక నాగమణి, జోగి రమేష్, ఎల్లంపల్లి శ్రీనివాస్, ఆదిత్య విద్యాసంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి టీడీపీ నేతలు పిల్లి అనంతలక్ష్మి ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ సత్యనారాయణకు నివాళులు అర్పించారు, కాకినాడ జిల్లాలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కన్నబాబు ఇంటికి వచ్చి సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

# ఘనంగా ప్రజా సేవకుడు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జన్మదిన వేడుకలు...




కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో (రామరాజు ) ఆగస్టు 19 :- రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జన్మదిన వేడుకలు మంగళవారం ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన తనియుడు శ్రీ సూర్య సానా హాజరయ్యారు.ముందుగా సర్వమత ప్రార్థనలు నిర్వహించి సానా సతీష్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సర్వమత పెద్దలు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆశ్రయ జిల్లా వికలాంగుల సమాఖ్యకు చెందిన సుమారు 500 మంది విభిన్న ప్రతిభావంతులకు రేషన్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయ ఇన్ఛార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ, "సానా సతీష్ బాబు జన్మదినాన్ని పేద ప్రజలకు సేవ చేసే విధంగా పలు సేవా కార్యక్రమాలకు అంకితం చేయడం జరిగిందన్నారు.. ఉదయం నుంచే ఆయన అభిమానులు, కార్యకర్తలు వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు" అని తెలిపారు. పేద విద్యార్థులకు నోటుబుక్స్, మహిళలకు కొత్త వస్త్రాలు, రేషన్ కిట్లు, దుప్పట్లు పంపిణీ చేస్తూ ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందజేశారని అన్నారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, ప్రజలు హాజరై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కు శుభాకాంక్షలు తెలిపారు. "సానా సతీష్ బాబు నాయకుడిగా కాకుండా ప్రజలకు సేవకుడిగా నిలుస్తున్నారు. జిల్లాలోని సమస్యలను పార్లమెంట్లో గళం వినిపించడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు" అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అరిగెళ్ళ శ్రీనివాస్ బున్ని, నులుకుర్తి వెంకటేశ్వరరావు, చింతపల్లి అర్జున్, న్యూటన్ ఆనంద్ పెంకె శ్రీనివాస్ బాబా, వి.య్. దాసు, నెక్కంటి శ్రీనివాస్, గింజల శ్రీనివాస్, డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు,బీజేపీ నాయకులు వై. మాలకొండయ్య, డా. అడ్డాల సత్యనారాయణ, గంజి గోపి, బొబ్బిల గోవిందు, కాకరపల్లి చలపతిరావు, సీతయ్యదొర , లీల ప్రశాంతి, దేవ్ వెంకన్న,టిడిపి బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర నాయకులు బావిడిపార్టీ శ్రీకృష్ణ, ప్రతిపాడు అధ్యక్షులు హనుమంతు ప్రసాద్, వెంకటరమణ, రామచంద్రపురం అధ్యక్షుడు రామచంద్రరావు,,సంజయ్ నగర్ నుండి రాయుడు దుర్గ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు.

# నిగనిగలాడే కురుల కోసం ఐదు విటమిన్లు

ఒత్తైన, నిగనిగలాడే కురులు కావాలని చాలామంది కోరుకుంటారు. కానీ ప్రస్తుత జీవనశైలి, ఒత్తిడి, కాలుష్యం వంటి కారణాలతో జుట్టు సమస్యలు సర్వసాధారణంగా మారాయి. పైపూతలతో పాటు, జుట్టు ఆరోగ్యానికి సరైన పోషకాలు అందడం చాలా ముఖ్యం. ముఖ్యంగా కొన్ని రకాల విటమిన్లు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.జుట్టు పెరుగుదలకు అవసరమైన 5 ముఖ్య విటమిన్లు. బయోటిన్ (విటమిన్ బి7): జుట్టు సంరక్షణ ఉత్పత్తులలో బయోటిన్ను తరచుగా చూస్తుంటాం.

# యువతకు హెచ్ఐవి పై అవగాహన సదస్సు



కాకినాడ, ఆగస్టు 19 (నిజం ప్రతినిధి)కాకినాడ జిల్లా యువతలో హెచ్.ఐ.వి.,ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన పెంచేందుకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమములో బాగంగా హెచ్.ఐ.వి.,ఎయిడ్స్, లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్లు ( ఎస్ టి ఐ) మరియు మాదకద్రవ్య దుర్వినియోగంపై జిల్లా స్థాయి క్విజ్ పోటీలను జిల్లాలో గల జూనియర్ కళాశాల పిల్లలకు వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయములో నిర్వహించుట జరిగినది. ఒక కళాశాల నుండి ఎంపిక చేసిన ఇద్దరు విద్యార్ధిని విద్యార్ధులను పాల్గొనే అవకాశము కల్పించుట జరిగినది. ఈ కార్యక్రమములో డా. ఐ. ప్రభాకర్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టి.బి. అధికారి మరియు పి. బాలాజీ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ వారి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమము లో బాగముగా విద్యార్ధిని విద్యార్ధులను ఉద్దేశించి డా. ఐ. ప్రభాకర్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టి.బి. అధికారి వారు మాట్లాడుతూ కాకినాడ జిల్లా యువత హెచ్.ఐ.వి.,ఎయిడ్స్ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లాను "హెచ్.ఐ.వి.,ఎయిడ్స్ రహితముగా" చేసేందుకు కృషి చేయాలని తెలియజేశారు అంతే కాకుండా జిల్లా స్టయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విజేతలుగా నిలిచి కాకినాడ జిల్లాకు గుర్తింపు తేవాలని ఆశించారు. ఈ జిల్లా స్థాయి పోటీలలో మూడు జూనియర్ కళాశాలు విజేతలుకు మొదటి స్థానము ఎచీవర్స్ జూనియర్ కళాశాల, ఎస్. దీవెన సౌమ్య, కె. హర్షిత, బహుమతి 5000/-, రెండో స్థానము శ్రీ. వికాశ్ జూనియర్ కళాశాల, షేక్. నజీమీన్ గోశ్య, వి. షణ్ముఖ ప్రియ, బహుమతి 4000/-, మూడవ స్థానము ఆదిత్య జూనియర్ కళాశాల, ఆర్. మాధురేశ్వరి, కె. శ్రీవిద్య, బహుమతి 3000/- గెలుపొందారు. వీరిని రాష్ట్ర స్థాయి లో జరిగే క్విజ్ పోటీలకు ఎంపిక చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో పి. బాలాజీ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్, ఎమ్. వి. రత్నం రాజు, జిల్లా మానిటరింగ్ %ం% డేటా ఆఫీసర్, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగము, డా. భారత్ టి. హెచ్ వార్డ్, జి.జి. హెచ్ పాల్గొన్నారు.

## సంపాదకీయం

# జర్నలిస్టులపై కక్ష..



నాజీలను మించిన నెతన్యాహు రక్తపిపాస ప్రపంచానికి నిజాలు చెబుతున్న పాత్రికేయులను కూడా బలిగొంటోంది. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాస్వామ్యం నిలబడాలని నిత్యం సూక్తులు చెప్పే అమెరికా, పశ్చిమ దేశాలు నిస్సిగ్గుగా ఇస్తున్న మద్దతే అంతులేని ఇజ్రాయిల్ నరమేధానికి ప్రధాన కారణం. 2023 అక్టోబర్ 7 నుంచి ఇప్పటివరకూ నిరాయుధులైన 65 వేలమందికిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. వారిలో 60 శాతానికిపైగా మహిళలు, చిన్నారులే. రెండు లక్షల మందికిపైగా అమాయకులు క్షతగాత్రులయ్యారు. మానవత్వాన్ని మరిచిపోయి, యుద్ధ నియమాలన్నీ కాలరాసి%ౕ% అక్కడి ఆసుపత్రులు, విద్యాసంస్థలు సహా సమస్త వనరులను విధ్వంసం చేసి, గాజాలోకి ఆహారం, నిత్యావసరాలు, మందులు రాకుండా అడ్డుకుంటున్న ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని పోల్చడానికి మాటలు చాలవు. ఎముకల గూడులా మారి మరణిస్తున్న చిన్నారులు, ఏడ్చేందుకు కూడా కన్నీళ్లురాని స్థితిలో ఉన్న మహిళలు, జీవచ్ఛవాల్లా ఉన్న ప్రజలకు ఆహారం అందిస్తామంటూ అమెరికా, ఇజ్రాయిల్ కలిసి కేంద్రాలు ఏర్పాటు చేసి, అక్కడికి వచ్చిన వారిని దారుణంగా చంపేస్తున్నాయి. ఈ దారుణాలను, ఆకలి చావులను ప్రపంచానికి చేరవేస్తున్న పాత్రికేయులంటే నెతన్యాహుకు మంట. జర్నలిస్టులపై ఏదో ఒక ఆరోపణ చేసి, వారిని బలితీసుకోవడం ఇజ్రాయిల్‌కు అలవాటుగా మారింది. ఇప్పటివరకూ 242 మంది జర్నలిస్టులు మరణించినట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. రెండు ప్రపంచ యుద్ధాలు, వియత్నాం, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్ దురాక్రమణ వంటి అనేక యుద్ధాలు జరిగినా, ఇంతమంది జర్నలిస్టులు ఎప్పుడూ ప్రాణాలు కోల్పోలేదు. యుద్ధాలు, ఉద్రిక్తతల సమయంలో వార్తలను సేకరించే జర్నలిస్టులకు రక్షణ ఉంటుంది. ప్రమాదవశాత్తు గాయపడటం, మరణించడం అప్పుడప్పుడు సంభవిస్తుంటాయి. అందుకు భిన్నంగా జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ బలి తీసుకోవడం దుర్మార్గం. తాజాగా అల్ షిఫా ఆసుపత్రి సమీపంలోని గుడారంలో జర్నలిస్టులు ఉండటాన్ని నిర్ధారించుకుని వైమానిక దాడి చేసి, ఐదుగురు అల్‌జజీరా మీడియా సిబ్బందిసహా ఏడుగురి ప్రాణాలు తీసింది. 'మా చావులను కళ్లారా చూస్తున్న వారిని, మా మరణాలను ఆమోదిస్తున్న వారిని, ఇన్ని దారుణాలు జరుగుతున్నా మౌనంగా ఉండిపోయిన వారిని, గత ఏడాదిన్నరగా మా గడ్డపై మా పిల్లలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను, హింసాకాండను, మారణ హోమాన్ని అడ్డుకోని వారిని అల్లా క్షమిస్తాడని నేను అనుకోవడం లేదు. నా జనం, నా కుటుంబం స్వేచ్ఛా బాటలో నడిచేందుకు అవసరమైన వెలుగునిచ్చేందుకు నా రక్తం తోడ్పడేటట్లు చేయి. మీ ప్రార్థనల్లో గాజాను మర్చిపోవద్దు.. నన్నూ మర్చిపోవద్దు' అంటూ 28 ఏళ్ల జర్నలిస్ట్ అనాస్ జమాల్ అల్ షరీఫ్ రాసిన చివరి సందేశం సోషల్ మీడియాలో లక్షల మంది హృదయాలను కదిలిస్తోంది. షరీఫ్ జర్నలిస్ట్, వీడియో గ్రాఫర్. ఇజ్రాయిల్ ఆక్రమణలో ఉన్న ప్రాంతంలోనే జన్మించిన ఆయన రెండేళ్లుగా అల్ జజీరాలో పనిచేస్తున్నారు. ఆయన తీసిన ఇజ్రాయిల్ మారణకాండ ఫొటో 2024 పులిట్జర్ బహుమతిని గెలుచుకుంది. టెల్ అవీవ్ వ్యూహాన్ని ప్రపంచం ముందుంచడంతో హమాస్ ఉగ్రవాదిగా ముద్రవేసి, వేటాడి చంపేసింది. ఇజ్రాయిల్ ఆరోపణలను తోసిపుచ్చడంతోపాటు జర్నలిస్టుల హత్యను ఐరాస, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పాత్రికేయ సంఘాలు, ప్రగతిశీలురు తీవ్రంగా ఖండించారు. అనుకూలంగా వార్తలు ఇచ్చే వారిని తప్ప అంతర్జాతీయ జర్నలిస్టులను గాజాలో ప్రవేశించకుండా ఇజ్రాయిల్ అడ్డుకుంటోంది. స్థానికులైన అల్ షరీఫ్ లాంటి వారు ఎందరో పాలస్తీనియన్లు జర్నలిస్టులుగా మారి మీడియా సంస్థలకు వార్తలను అందిస్తున్నారు. గాజాలో సాగుతున్న మారణహోమాన్ని విశ్వానికి తెలియజేస్తున్న జర్నలిస్టులకు సంఘీభావంగా నిలవడం ప్రపంచ ప్రజలందరి కర్తవ్యం. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించి, అండగా ఉన్న విధానాన్ని తుంగలో తొక్కి ఇజ్రాయిల్‌తో దోస్తీ చేస్తున్న మోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలి. నెతన్యాహు మితవాద ప్రభుత్వ నరమేధాన్ని అడ్డుకునేందుకు దేశవ్యాప్తంగా ప్రచారోద్యమం, ఆందోళనలు నిర్వహిస్తున్న వామపక్షాలు, ప్రగతిశీల శక్తులతో ప్రజలంతా చేయి చేయి కలపాలి.

# కాకినాడ ఈఎస్ఐసి ఆసుపత్రి ఖాళీల భర్తీతో పాటు ఖేలో ఇండియా ప్రాజెక్టుల పూర్తి చేయాలి, కేంద్ర మంత్రిని కోరిన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ, నిజం బ్యూరో ( రామరాజు), ఆగస్టు 19:-

రాజ్యసభ సభ్యులు శ్రీ సానా సతీష్ బాబు ఈ రోజు కేంద్ర కార్మిక, ఉపాధి మరియు యువజన, క్రీడా వ్యవహారాల మంత్రి డా. మాన్సుఖ్ మాండవియా ని కలిసి ప్రజలకు సంబంధించిన రెండు ముఖ్య అంశాలపై విజ్ఞప్తి చేశారు.కాకినాడ ఈఎస్ఐసి ఆసుపత్రిలో సిబ్బంది కొరత సమస్యను ప్రస్తావించారు. 500 పడకల సామర్థ్యం గల ఈ ఆసుపత్రిలో మొత్తం 205 పోస్టులు మంజూరై ఉన్నప్పటికీ, ప్రస్తుతం 88 కీలక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే దాదాపు 43% సిబ్బంది కొరత ఉంది. ఇందులో స్పెషలిస్టులు, సీనియర్ రెసిడెంట్స్, నర్సింగ్ ఆఫీసర్లు, టెక్నీషియన్లు వంటి విభాగాలు ఉన్నాయి. తూర్పు గోదావరి మరియు పరిసర జిల్లాలకు చెందిన 2 లక్షలకు పైగా కార్మికులు, వారి కుటుంబాలు ఈ ఆసుపత్రిపై ఆధారపడుతుండగా, సిబ్బంది కొరత వలన రోగులకు సమయానికి చికిత్స అందడంలో ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు. ఖాళీలను తక్షణం భర్తీ చేసి ఆసుపత్రి పూర్తి స్థాయి సేవలు అందించేలా చూడాలని ఆయన మంత్రి గారిని కోరారు.అదే సమయంలో, ఆంధ్రప్రదేశ్‌లో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి అవసరాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో జాతీయ క్రీడా ప్రావీణ్య కేంద్రాలు ( ఎన్ సి ఈ ) ఏర్పాటు, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఖేలో ఇండియా ప్రాజెక్టుల పూర్తి, ప్రతి జిల్లాలో అదనపు ఖేలో ఇండియా సెంటర్స్, రాయలసీమలో కొత్త ఎస్ ఏ ఐ %×% ట్రైనింగ్ సెంటర్ స్థాపన వంటి ప్రతిపాదనలను సమర్పించారు."కాకినాడ ఈఎస్ఐసి ఆసుపత్రి కార్మికుల కుటుంబాలకు జీవనాధారం. ఖాళీలు భర్తీ చేస్తే ఆరోగ్య సేవలు మెరుగుపడతాయి. అదే విధంగా ఖేలో ఇండియా ప్రాజెక్టులు పూర్తయి, కొత్త క్రీడా మౌలిక వసతులు ఏర్పడితే



యువత ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఈ రెండు రంగాల్లోనూ కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకుంటుందని నమ్ముతున్నాను" అని సతీష్ బాబు తెలిపారు.

# గంబూసియా చేపపిల్లల పంపిణీ

కాకినాడ, ఆగస్టు 19 (నిజం ప్రతినిధి): దోమల నివారణ నిమిత్తం గంబూసియా చేపపిల్లలను జిల్లా వ్యాప్తంగా శాశ్వత నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించి విడుదల చేస్తున్నామని డీఎంహెచ్వో డా. నరసింహానాయక్ అన్నారు.మంగళవారం జిల్లా మలేరియా అధికారి డా.పి.విల్సన్ అధ్యక్షతన డీఎంహెచ్వో ఆధ్వర్యంలో గంజూసియా చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా కాకినాడ కుళాయిచెరువులో గంబూసియా చేపపిల్లలను డీఎంహెచ్వి, ఇతర వైద్యాధికారులు విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా శాశ్వత నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించి, సబ్ యూనిట్లుగా విభజించి, సబ్ యూనిట్ ఆఫీసర్స్, మిగిలిన వైద్యసిబ్బంది సహాయంతో గంబూసియా చేపపిల్లలను విడుదల చేస్తామన్నారు. మంచినీటి నిల్వలు, బావులు, చెరువులు, నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో విడుదల చేయడం ద్వారా దోమ గుడ్లను గంజూసియా చేపలు ఆహారంగా తీసుకుంటాయన్నారూ తద్వారా మొదటి దశలోనే దోమల నివారణ జరుగుతుందన్నారు. ఈ యాంటీ లార్వాల్ ఆపరేషన్ ప్రతి ఏడాది వర్షాకాలంలో దోమల ఉదృతి తగ్గించడానికి నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఐవో డా. సుబ్బరాజు, డా. ప్రభాకర్, డా.రవి, ఎంహెచ్వి డా.పృథ్వీచరణ్, ఇతర ప్రభుత్వ వైద్యాధికారులు, మున్సిపల్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా శ్రీకృష్ణుని శోభాయాత్ర

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... ఆగస్టు 19..,నిజం చెపుతాం న్యూస్..** శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో రామచంద్రపురం పట్టణంలో శ్రీకృష్ణుని శోభాయాత్ర ఘనంగా జరిగింది. పట్టణ యాదవ సంఘం సభ్యులు మచ్చర్ల వీర్రాజు,గోనుమిల్లి తాతాజీ,మట్టా త్రినాద్,మట్టా సుబ్రమణ్యం,కిలారపు బద్రి,మన్ని బద్రి,మట్టా రామదుర్గా,మన్ని కృష్ణా,మట్టా మహేష్,మట్టాశంకర్, దండుబోయిన సతీష్,తానంకి సంతోష్,దండుబోయిన కరుణ,దూలం వెంకటరత్నం నెరుసు రాంబాబు,యాదవ ప్రముఖుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు కోలాహలంగా జరిగాయి స్థానిక యాదవుల వీధిలోనీ శ్రీకృష్ణాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహంతో కూడిన పల్లకి సేవలో యాదవ ప్రముఖులు శోభాయాత్రను నిర్వహించారు.జై శ్రీకృష్ణ అంటూ భక్తి పారవశ్యతో కీర్తించారు. శ్రీ కృష్ణ యాదవ సంఘం కో ఆర్డినేటర్ అమజాల శ్రీనివాస్ యాదవ్ , నియోజకవర్గ అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరావుతో పాటు ముఖ్య అతిథిగా శ్రీకృష్ణా యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, భారత చైతన్య యువజన పార్టీ రామచంద్రపురం ఇంచార్జ్ బర్ల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.



# మెనులో పాల్గొనే 20 మంది క్యాడెట్లకు శిక్షణ

కాకినాడ, ఆగస్టు 19 (నిజం ప్రతినిధి): ఒడిస్సా రాష్ట్రంలోని ఐఎన్ఎస్ చిల్కాలో వచ్చేనెల 1 నుంచి 10 వరకూ జరిగే ఎంఈఎన్నీ(మోస్ట్ ఎంటర్ప్రైజింగ్ నావెల్ యూనిట్(మెను) 2025 నిర్వహించనున్నారని కాకినాడ యూనిట్ 6 ఆంధ్ర నావల్ ఎన్సీసీ లెఫ్టినెంట్ కమాండర్ అజయ్ యాదవ్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి కాకినాడ యూనిట్లో 20 మంది క్యాడెట్లకు ఎంపికచేసామన్నారు. వారికి ఈనెల 18 నుంచి 30 వరకూ స్థానిక బోట్స్ క్లబ్లోని చెరువులో శిక్షణ ఇస్తున్నామన్నారు. శిక్షణలో వారికి చెరువులో పడవను లాగడం, పడవ రిగ్గింగ్(తెరచాపను బిగించి ఏర్పాటు చేయడం), సీమాన్షిప్(తాళ్లతో పడవలను లాగేందుకు ఉపయోగపడేలా ముడులు వేయడం ), భౌతిక సామర్థ్యం, లీడర్షిప్ క్వాలిటీస్ తదితర వాటిపై శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ అనంతరం వారంతా ఒడిస్సాలో జరిగే మెనూ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.



# ఆయనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని టీడీపీ, వైసీపీ, జనసేన, బీఆర్ఎస్ లను కోరుతున్నా: షర్మిల

ఇండియా కూటమి తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగువాడైన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ప్రకటించిన నేపథ్యంలో, వైఎస్ షర్మిల తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన రాజకీయ పార్టీలకు ఒక కీలక విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా ఆలోచించి, తెలుగు బిడ్డగా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. ఈ మేరకు టీడీపీ అధినేత చంద్రబాబు, వైసీపీ అధ్యక్షుడు జగన్, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సహకరించాలని మంగళవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేయడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని ఆమె అభివర్ణించారు.జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి కాదని, ఆయన ఒక స్వతంత్ర నిపుణుడని షర్మిల స్పష్టం చేశారు. "ఆయన కాంగ్రెస్ పార్టీ సభ్యుడు కాదు. ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయనకు న్యాయ రంగంలో విశేష అనుభవం ఉంది. ఆయన ఎంపికను రాజకీయ కోణంలో చూడవద్దు" అని ఆమె అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటే జస్టిస్ సుదర్శన్ రెడ్డి వంటి నిష్పక్షపాత న్యాయ నిపుణులు ఉన్నత పదవుల్లో ఉండటం అవసరమని ఇండియా కూటమి భావిస్తోందని ఆమె పేర్కొన్నారు. పార్టీల మధ్య ఉన్న రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, తెలుగు వ్యక్తికి దక్కిన ఈ గౌరవాన్ని నిలబెట్టేందుకు అందరూ కలిసి రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తెలుగువారి ఐక్యతను చాటాలని షర్మిల సూచించారు.